RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, జూలై 9, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 74 | పేజీలు: 8 | వెల : రూ.1



## వివరణ ఎందుకు ఇస్తా?

### కొండా సురేఖ ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించిన కడియం శ్రీహరి



## గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

వనపర్తి : పేదవాడికి అండగా ఉంటారని, పేదల అభ్యున్నతికి అంకిత భావంతో పాటు పడతారని రాష్ట్ర ప్రజలు నమ్మి ఈ ప్రభుత్వాన్ని బలపరిచిందని, ప్రజల నమ్మకాన్ని తల తాకట్టు పెట్టీ అయిన ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, తద్వారా పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. బుధవారం వనపర్తి జిల్లాలో పర్యటించి సహచర మంత్రులు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ-కెనడా భాగస్వామ్యానికి కొత్త ఊపు

సీఎంతో కెనడా హైకమిషనర్ భేటీ

పెట్టుబడులపై విస్తృత చర్చలు

హరిత అభివృద్ధికి సహకారం

మెట్రో, మూసీపై చర్చ

కెనడా పర్యటనకు ఆహ్వానం

రైజింగ్ సమ్మిట్‌కు ఆహ్వానం



హైదరాబాద్: తెలంగాణ--కెనడా మధ్య పెట్టుబడులు, వాణిజ్యం, ఆవిష్కరణల రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, భారత్‌లోని కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్ మధ్య విస్తృతంగా చర్చలు జరిగాయి. బుధవారం జరిగిన మర్యాదపూర్వక భేటీలో రాష్ట్ర అభివృద్ధి ప్రాధాన్యతలు, భవిష్యత్ సహకార అవకాశాలపై ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నారు. రాష్ట్రంలో సౌర విద్యుదుత్పత్తి, హరిత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కెనడా సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. తెలంగాణను ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. కెనడాకు చెందిన విశ్వవిద్యాలయాలు కూడా హైదరాబాద్‌లో మల్టీ యూనివర్సిటీ క్యాంపస్‌ల ఏర్పాటును పరిశీలించాలని ఆహ్వానించారు. తెలంగాణ పెట్టుబడులు, పరిశ్రమలకు అనుకూలమైన గమ్యస్థానంగా ఎదుగుతోందని పేర్కొన్న రేవంత్‌రెడ్డి, డిసెంబర్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో సదస్సుకు కెనడా కంపెనీలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం కెనడా పర్యటనకు రావాలని క్రిస్ కూటర్ ఆహ్వానించారు. మూసీ పునరుజ్జీవం, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుల్లో కెనడా భాగస్వామ్య అవకాశాలపై కూడా చర్చలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు కెనడా అన్ని విధాలుగా సహకరిస్తుందని క్రిస్ కూటర్ హామీ ఇచ్చారు. తెలంగాణ--కెనడా మధ్య పారిశ్రామిక, ఆర్థిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని పేర్కొంటూ, ఫిరాన్ టెక్నాలజీ గ్రూప్ హైదరాబాద్‌లో తయారీ యూనిట్ ఏర్పాటు నిర్ణయం, సీఐబీసీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభం వంటి పరిణామాలు రాష్ట్రంపై కెనడా సంస్థల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. అలాగే సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ సంస్థ హైదరాబాద్‌కు చెందిన కంట్రోల్‌ఎస్ డేటా సెంటర్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుని ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడికి ముందుకు రావడం కూడా అదే నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.



## కాళేశ్వరం నుంచి నీరు విడుదల చేసి చూపిస్తాం

### చేత కాకపోతే తప్పుకోండి హరీష్ వార్నింగ్

హైదరాబాద్, జూలై 8 : కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన విమర్శలు, సవాళ్లకు బీఆర్ఎస్ పక్షాన మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీష్ రావు అంతే ఘాటుగా తిరుగులేని కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను, మిడిమిడి జ్ఞానంతో కూడిన ఆరోపణలను సాంకేతిక ఆధారాలతో కడిగిపారేశారు. రేవంత్ రెడ్డి ప్రజా భవన్ వేదికగా విసిరిన సవాల్‌ను స్వీకరిస్తూనే, ఒక సంచలన ఆఫర్‌ను సీఎం ముందుంచారు. “రేవంత్ రెడ్డి.. నీకు ఈ ప్రాజెక్టుల గురించి మాట్లాడటానికి కేసీఆర్ దాకా అవసరం లేదు. కేవలం మూడు నెలల పాటు ఇరిగేషన్ శాఖను నాకు అప్పగించు. నిబంధనల ప్రకారం, క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ పద్ధతుల్లో నీళ్లు ఎలా ఎత్తిపోయాలో, రైతులకు నీళ్లు ఎలా తేవాలో నేను ప్రాక్టికల్‌గా చూపిస్తా” అంటూ హరీష్ రావు ఛాలెంజ్ విసిరారు.కాంగ్రెస్ హయాంలోని ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైనింగ్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. ఆనాడు తుమ్మిడిహట్టి వద్దే బ్యారేజీ ఎందుకు కట్టలేదో వివరిస్తూ కేంద్ర జల సంఘం రాసిన అధికారిక లేఖలను ఆయన మీడియా ముందుంచారు. ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర తదితర ప్రాంతాల నీటి అవసరాలు, వినియోగం నేపథ్యంలో తుమ్మిడిహట్టి వద్ద తగినంత నీటి లభ్యత లేదని కేంద్ర జల సంఘం ఆనాడే అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి స్పష్టంగా మూడు లేఖలు రాసిందని హరీష్ రావు గుర్తుచేశారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

డా.వైఎస్సార్ 77వ జయంతి సందర్భంగా పంజాగుట్ట సిటీ సెంటర్‌లోని డా.వైఎస్సార్ విగ్రహానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పేదల సంక్షేమాన్ని పాలనలో ప్రధాన లక్ష్యంగా మార్చిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్ర ప్రజానేతగా నిలబెట్టిందన్నారు. సామాన్యులతో మమేకమై వారి అవసరాలకు అనుగుణంగా సంక్షేమ విధానాలను రూపొందించిన నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర సేవలు, ఇందిరమ్మ ఇళ్లు, సామాజిక భద్రతా పెన్షన్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు వంటి పథకాలు లక్షలాది పేద కుటుంబాలకు భరోసా కల్పించాయన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతుల ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం చేయడం వైఎస్సార్ రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. రైతు, పేద, బలహీన వర్గాల సంక్షేమమే ఆయన పాలనకు కేంద్రబిందువన్నారు. డాక్టర్ వైఎస్సార్ జీవితం, ప్రజాసేవా దృక్పథం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ దివాలా తీసింది' అంటూ దిక్కుమాలిన ప్రచారాలు

### ::: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూలై 8 తెలంగాణ దివాలా తీసింది' అంటూ దిక్కుమాలిన ప్రచారాలు చేసేవాళ్లకు గట్టి కౌంటర్ పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచ బ్యాంకు' ఇచ్చిన తాజా నివేదికలో... తెలంగాణ ఎగువ మధ్య స్థాయిని దాటిన రాష్ట్రం అంటూ పేర్కొనడంపై కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే ఈ ఘనత సాధించిన టాప్-5 అగ్ర రాష్ట్రాల్లో తెలంగాణ నిలవడం మనకందరికీ గర్వకారణమంటూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై పరోక్షంగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కేసీఆర్ దార్శనిక పాలన వల్లే ఈ అద్భుతం సాధ్యమైందని కేటీఆర్ స్పష్టం చేశారు. పదేళ్ల కిందట వరకు దరిద్రం తాండవించిన ప్రాంతం కాస్తా... నేడు ధనిక రాష్ట్రంగా మారిందని అన్నారు. తెలంగాణ ప్రజలు బికారులు కాదని, సిరిసంపదలతో తులతూగే తెలంగాణ తల్లి బిడ్డలని వ్యాఖ్యానించారు. తమ చెమటను, నైపుణ్యాన్ని, మేధస్సును ధారపోసి తెలంగాణను శిథిలాల నుంచి శిఖరాలకు చేర్చిన ప్రతి పౌరుడికీ ఈ సందర్భంగా సెల్యూట్ చేస్తున్నామని చెప్పారు.”తెలంగాణ వస్తే ఏం పెరిగింది అని అడిగేవారు చూడాలి. ఇక్కడ జాతి సంపద పెరిగింది, జనం ఆదాయం అద్భుతంగా వృద్ధి చెందింది” అని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అద్వితీయంగా ముందుకు దూసుకెళ్లిందని కేవలం జాతీయ నివేదికలే కాదు, ఇప్పుడు ఏకంగా అంతర్జాతీయ సంస్థలే స్టాంప్ వేసి చెబుతున్నాయన్నారు. రాజకీయ స్వార్థం కోసం ప్రతిదానికీ 'దివాలా.. దివాలా' అంటూ మైకుల ముందు అరిచే వాళ్ల నోళ్లు మూయించడానికి ప్రపంచ బ్యాంకు ఇచ్చిన ఈ తాజా నివేదికే ఒక పవర్ ఫుల్ సమాధానమని పేర్కొన్నారు.



## పవన్ వీరాభిమాని నిరంజన్ మృతి

అరుదైన జన్యు వ్యాధితో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

నిరంజన్ మృతిపై డిప్యూటీ సీఎం పవన్ తీవ్ర దిగ్భ్రాంతి

వీడియో కాల్ ద్వారా కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన సోనూసూద్

వాయిస్ ఆఫ్ ప్రజలు

గురువారం, జూలై 9, 2026

# గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహం

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను గుడిసెల్లో నివసించే పేద కుటుంబాలకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు శాశ్వత గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూ, రాష్ట్రంలో గృహరహితులు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలో మూడు లక్షల 50 వేల ఇండ్లు మొత్తంగా 8 లక్షల ఇండ్లు పేదలకు కట్టిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలో పేదలు ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా అత్యంత పారదర్శకంగా వారి ఖాతాలోనే డబ్బులు పడే విధంగా అమలు చేస్తున్నామని ఇది ఎంతో గొప్ప విషయమని తెలిపారు. హైదరాబాద్ నుంచి బటన్ నొక్కితే నేరుగా డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో పడుతున్నాయని తెలిపారు. ఇంతకు ముందు ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు సైతం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు ప్రతిపక్షాలు మతి భ్రమించి మాట్లాడుతున్నాయని, గత ప్రభుత్వం 8.21 లక్షల కోట్ల అప్పు భారం మోపినప్పటికీని గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రైతును రాజు చేయాలనే సంకల్పంతో రైతులందరికీ 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. పెట్టుబడి సాయం కింద రైతులకు ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున 9,300 కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసినట్లు తెలియజేశార.ఇక ఉద్యోగాల విషయానికొస్తే ఇప్పటికే 72,000 ఉద్యోగాలను భర్తీ చేశామని త్వరలోనే మరో 22 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.పేద ప్రజలకు కుటుంబ సభ్యుడిగా ఉండి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎమ్మెల్యే ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. మేఘా రెడ్డి నాయకత్వంలో వనపర్తి నియోజకవర్గానికి కేవలం ఇందిరమ్మ ఇండ్లకే రూ.275 కోట్లు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. వనపర్తికి రెండో విడతలో భాగంగా 2000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా వనపర్తి నియోజకవర్గంలో సబ్ రిజిస్టర్ భవనాన్ని మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అదేవిధంగా వనపర్తి నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టుల కోరిక మేరకు ప్రెస్ క్లబ్ భవనం సైతం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక, మట్టి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, వీటి విషయంలో పేదలను ఇబ్బంది పెట్టకుండా ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు.రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు.ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షించి లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. సాదా బైనామా దరఖాస్తుల విషయంలో ప్రతి అప్లికేషన్ వెరిఫై చేసి పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.సాదా బైనామ ఉండి పొజిషన్ లో ఉన్న రైతులకు రెగ్యులరైజ్ చేయాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే ఉన్న పథకాలను ఏమాత్రం తీసివేయకుండా వాటికి అదనంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు అత్యంత పారదర్శకంగా కొనసాగుతున్నాయని ప్రశంసించారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా తమ ఇండ్లను నిర్మించుకోవాలని మంత్రి సూచించారు.అయితే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలు లబ్ధిదారులు తమకు నిర్దేశించిన పరిమితుల్లోనే ఇల్లు కట్టుకోవాలని, అప్పులు చేసి ఇండ్లు కట్టవద్దని సూచించారు.వనపర్తి నియోజకవర్గంతో పాటుగానే కొల్లాపూర్ నియోజక వర్గానికి అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పొంగులేటిని కోరారు.ప్రభుత్వంపై కొందరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్రజలు అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేదలకు ఇల్లు కట్టిస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు.


# ఈ ఉచిత పథకాలు ఎవరడిగారు? :: తెలంగాణ సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం

**కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతపై హైకోర్టు సందేహాలు**

**శాసనసభ ఆమోదం లేకుండా ప్రజాధనం పంపిణీపై ప్రభుత్వానికి ప్రశ్నలు**

**ఉద్యోగుల జీతాలు, బిల్లులు పెండింగ్‌లో ఉండగా ఉచితాలపై ఆగ్రహం**

**నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం**



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతపై హైకోర్టు తీవ్ర సందేహాలను వ్యక్తం చేసింది. శాసనసభ ఆమోదం లేకుండా కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల (జీవోల) ద్వారా ఈ పథకాలను ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ పథకాలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ బుధవారం విచారించారు. చట్టసభ ఆమోదం లేకుండా ప్రజాధనాన్ని పంపిణీ చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 245, 246లకు విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఈ పథకాలకు సంబంధించి జారీ చేసిన 8 జీవోలను రద్దు చేయాలని కోరారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తి ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. “ఉద్యోగులకు జీతాలు ఆలస్యమవుతున్నాయి, కాంట్రాక్టర్ల బిల్లులు, భూసేకరణ పరిహారం వంటివి పెండింగ్‌లో ఉన్నాయి, నిధుల కోసం ప్రభుత్వ భూములను విక్రయిస్తున్నారు. మరోవైపు రాష్ట్రం అప్పుల్లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఉచిత పథకాలను ఎవరు అడిగారు?” అని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. ప్రభుత్వం వద్ద అదనపు నిధులు ఉంటే ఉచితాలు ఇవ్వవచ్చని, కానీ చెల్లింపుల విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రాధాన్యత ఉండాలని హితవు పలికింది. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద ఇప్పటివరకు రూ.13,484 కోట్లు ఖర్చు చేశారని, కాగ్ నివేదికల ప్రకారం సుమారు రూ.90 కోట్లు అనర్హులకు అందాయని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించిన అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకే ఈ పథకాలు అమలు చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఇరుపక్షాల వాదనల అనంతరం, నాలుగు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది. అయితే, ఈ పథకాలపై తక్షణ స్టే ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది.

# టీసీ కోసం వస్తే వేధింపులు.. ప్రిన్సిపాల్ జననాంగాన్ని కొరికిన విద్యార్థి!

**నాగర్‌కర్నూల్ పీజీ కాలేజీ ప్రిన్సిపాల్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు**

**టీసీ కోసం వస్తే లైంగిక దాడికి యత్నించారని విద్యార్థి ఫిర్యాదు**

**దాడి నుంచి తప్పించుకునేందుకు ప్రిన్సిపాల్ జననాంగాన్ని కొరికిన విద్యార్థి**

**ప్రిన్సిపాల్‌ను అరెస్ట్ చేయాలంటూ విద్యార్థి సంఘాల ఆందోళన**

**ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు**



నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లోని ప్రభుత్వ పీజీ కళాశాలలో ఓ విస్మయకర ఘటన వెలుగులోకి వచ్చింది. టీసీ (బదిలీ ధృవీకరణ పత్రం) కోసం వచ్చిన ఓ విద్యార్థిపై లైంగిక దాడికి యత్నించిన ప్రిన్సిపాల్‌పై సదరు విద్యార్థి ప్రతిఘటించాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే, జగిత్యాల జిల్లాకు చెందిన ఓ విద్యార్థి కొల్లాపూర్ పీజీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. తన చదువుకు సంబంధించిన టీసీ కావాలని కోరగా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మార్క్ పోలోనీస్ లైంగికంగా సహకరించాలని సదరు విద్యార్థిని వేధించడం ప్రారంభించాడు. ఈ క్రమంలో జులై 7వ తేదీ రాత్రి ప్రిన్సిపాల్ తన నివాసానికి విద్యార్థిని పిలిపించి, లైంగిక దాడికి యత్నించాడు. ఆయన బారి నుంచి తప్పించుకునే క్రమంలో విద్యార్థి ప్రతిఘటించి, ప్రిన్సిపాల్ జననాంగాలను కొరికి గాయపరిచాడు. దీంతో తీవ్ర రక్తస్రావమైన ప్రిన్సిపాల్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటన అనంతరం బాధితుడు తన స్నేహితుల సాయంతో కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఘటన జరుగుతున్న సమయంలో తన స్నేహితులు వెలుపల ఉండి వీడియో తీశారని విద్యార్థి పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న ప్రిన్సిపాల్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ విద్యార్థి సంఘాలు కళాశాల వద్ద ఆందోళనకు దిగాయి. నిందితుడైన ప్రిన్సిపాల్‌ను తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాయి. విషయం తెలుసుకున్న పాలమూరు విశ్వవిద్యాలయ అధికారులు కళాశాలను సందర్శించి విచారణ చేపట్టారు. బాధ్యుడైన ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఉదంతంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# వివరణ ఎందుకు ఇస్తా?: కొండా సురేఖ ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించిన కడియం శ్రీహరి



తనకు చెందిన దేవాదాయ శాఖ అధికారులతో అధికారిక సమీక్ష నిర్వహించారంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. కడియం శ్రీహరిని వివరణ కోరాలని... విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని ఆమె కోరారు. సురేఖ చేసిన ఫిర్యాదుపై కడియం శ్రీహరి తీవ్రంగా స్పందించారు. “నేను ఏ తప్పూ చేయలేదు. అలాంటప్పుడు ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం నాకు లేదు” అని ఆయన తేల్చిచెప్పారు. తాను ఎప్పుడూ ప్రోటోకాల్‌కు లోబడే పనిచేస్తానని స్పష్టం చేసిన కడియం... ఇదంతా కేవలం అవగాహన లోపం వల్లనే జరుగుతోందని అన్నారు. దేవాదాయ శాఖపై సమీక్ష నిర్వహించే హక్కు తనకు లేదనే విషయం ఒక ప్రజాప్రతినిధిగా తనకు తెలుసని కడియం శ్రీహరి అన్నారు. “నా నియోజకవర్గంలోని పలు ఆలయాల సమస్యల పరిష్కారం కోసం మాత్రమే సంబంధిత శాఖ కమిషనర్, అధికారులు, ఆలయ చైర్మన్లను కలిశాను. అక్కడ ఎలాంటి అధికారిక సమీక్ష నిర్వహించలేదు. కేవలం క్షేత్రస్థాయి సమస్యలను మాత్రమే వారి దృష్టికి తీసుకెళ్లాను” అని వివరించారు. దేవాదాయ శాఖలో నిధులు లేవని చెప్పడంతో... ఆలయాల అభివృద్ధికి సంబంధించిన ఎస్టిమేషన్‌లను (అంచనాలను) మాత్రమే కోరినట్లు వెల్లడించారు. ఈ వివాదంపై కొండా సురేఖను ఉద్దేశించి కడియం శ్రీహరి పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. “రాజకీయాల్లో కొందరు కొత్త అలవాట్లు నేర్చుకున్నారు. నిత్యం ఏదో ఒక కాంట్రవర్సీ క్రియేట్ చేస్తూ... వార్తల్లో ఉంటూ ప్రజల మధ్య బతకాలని చూస్తున్నారు” అని ఎద్దేవా చేశారు. తన నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం తాను ఎవరినైనా కలుస్తానని... అవసరమైతే మంత్రులను, ముఖ్యమంత్రిని కూడా కలిసి నిధులు సాధించుకుంటానని స్పష్టం చేశారు.



# పవన్ వీరాభిమాని నిరంజన్ మృతి

**అరుదైన జన్యు వ్యాధితో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**నిరంజన్ మృతిపై డిప్యూటీ సీఎం పవన్ తీవ్ర దిగ్భ్రాంతి**

**వీడియో కాల్ ద్వారా కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన సోనూసూద్**

హన్మకొండ : జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు వీరాభిమాని అయిన పొనుగంటి నిరంజన్ (17) అనారోగ్యంతో కన్నుమూశాడు. హన్మకొండకు చెందిన నిరంజన్, అరుదైన జన్యుపరమైన వ్యాధితో కొంతకాలంగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచాడు. తీవ్ర అనారోగ్యంతో పోరాడుతున్నప్పటికీ, జీవితంపై కొండంత ఆత్మవిశ్వాసంతో ఉన్న నిరంజన్ మరణవార్త అందరినీ కలచివేసింది. నిరంజన్ మరణం గురించి తెలుసుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం తనను ఎంతగానో బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరంజన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరోవైపు ప్రముఖ నటుడు సోనూసూద్ సైతం ఈ విషయం తెలిసి స్పందించారు. నిరంజన్ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి పరామర్శించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో వారికి అన్ని విధాలా అండగా ఉంటానని, భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా ఇచ్చారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై భారత్ ఆందోళన.. సంయమనం పాటించాలని పిలుపు

**చర్చలతో సమస్య పరిష్కరించుకోవాలని హితవు**

**పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన**

**అంతర్జాతీయ వాణిజ్యానికి ముప్పు కలిగించొద్దని విన్నపం**

**దౌత్యా మార్గాన్నే ఆశ్రయించాలని పిలుపు**



పశ్చిమాసియాలో తాజా ఉద్రిక్త పరిస్థితులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ జలమార్గాల మీదుగా వెళ్తున్న వాణిజ్య నౌకలపై దాడులు జరగడం, ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరగడం శాంతి, భద్రత, స్థిరత్వానికి ముప్పుగా మారుతాయని విదేశాంగ శాఖ పేర్కొంది. అన్ని పక్షాలు సంయమనం పాటించి ఉద్రిక్తతలను తగ్గించాలని సూచించింది. పౌరుల భద్రతతో పాటు ఇంధన సరఫరా, వాణిజ్య కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని కోరింది. శాశ్వత పరిష్కారం కోసం మళ్లీ చర్చలు, దౌత్య మార్గాన్నే ఆశ్రయించాలని పిలుపునిచ్చింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ దాదాపు ముగిసిందని వ్యాఖ్యానించిన నేపథ్యంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్‌పై మరోసారి సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే మరిన్ని చర్యలు తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకలపై దాడులకు ప్రతిస్పందనగానే అమెరికా తాజా దాడులు చేపట్టిందని తెలిపారు. ఈ పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఆరు శాతానికి పైగా పెరిగాయి. ఇరాన్ సైనిక లక్ష్యాలపై అమెరికా దాడులు జరిపినట్లు అమెరికా రక్షణ శాఖ కూడా వెల్లడించింది.

# ఇరాన్ నన్ను హత్య చేయాలని చూస్తోంది: ట్రంప్ సంచలన ఆరోపణలు

**ఇరాన్ మొదటి టార్గెట్ తానేనన్న ట్రంప్**

**47 ఏళ్లుగా ఇరాన్ వైఖరి మారలేదన్న అమెరికా అధ్యక్షుడు**

**ప్రస్తుత నాయకత్వం కాస్త హేతుబద్ధంగా ఉందని వ్యాఖ్య**

**ఇరాన్‌పై మళ్లీ దాడులు చేస్తామని హెచ్చరిక**

**చర్చలు జరిపి సమయం వృథా అని వ్యాఖ్య**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తనను హత్య చేసేందుకు కుట్ర పన్నే అవకాశం ఉందని, తాను వారి ‘నంబర్-1 టార్గెట్’నని అన్నారు. అంకారాలో జరుగుతున్న నాటో సదస్సు సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. గత 47 ఏళ్లుగా ఇరాన్ అదే విధమైన వైఖరిని కొనసాగిస్తోందన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న నాయకత్వం గతంతో పోలిస్తే కొంత హేతుబద్ధంగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో కొనసాగుతున్న చర్చలు ఇక ప్రయోజనం లేవని ట్రంప్ స్పష్టం చేశారు. “ఈ రాత్రే ఇరాన్‌పై మళ్లీ తీవ్ర దాడులు చేస్తాం. వారు రోజూ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నారు” అని హెచ్చరించారు. కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చర్చలు కొనసాగించాలని చర్చల బృందం భావిస్తే కొనసాగించవచ్చని, కానీ వాటిపై తనకు నమ్మకం లేదన్నారు. మరోవైపు, అమెరికా బుధవారం జరిపిన వైమానిక దాడుల్లో తమ సైన్యానికి చెందిన ఎనిమిది మంది సైనికులు మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. దక్షిణ ఇరాన్‌లోని బందర్ అబ్బాస్, బుషెహర్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయని పేర్కొంది. అమెరికా ఏకపక్ష దాడులతో ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించిందని ఇరాన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..



# వైఎస్సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జులై 8(వాయిస్ టుడే): వైఎస్సార్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిరుపేదలు, రైతులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ,108 ఉచిత అంబులెన్స్ సేవలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేతగా వైఎస్సార్ గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంబంధించిన మాజీ కార్పొరేటర్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీలు, డివిజన్ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ సభ్యులు, యువజన కాంగ్రెస్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ మహానేతకు ఘన నివాళులు అర్పించారు.



## స్పష్టత, ఆత్మవిశ్వాసాలతో విజయం తథ్యం

**ప్రాంగణ నియామకాల కోసం సన్నద్ధమవుతున్న విద్యార్థులకు టీఎంసీజీ డైరెక్టర్ మార్గదర్శనం**



పటాన్ చెరు (వాయిస్ టుడే): హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలో విజయం సాధించడం అంటే పరిపూర్ణమైన సమాధానాలు ఇవ్వడం కాదని, స్పష్టత, ఆత్మవిశ్వాసం, లక్ష్యంతో స్పందించడమేనని శిక్షణ, మార్గదర్శకత్వం, కెరీర్ గైడెన్స్ (టీఎంసీజీ) సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ స్పష్టీకరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని 2027 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ విద్యార్థుల కోసం 'హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ ప్రశ్నలపై పట్టు సాధించడం' అనే అంశంపై బుధవారం ఆమె కెరీర్ కు సిద్ధం చేసే కార్యక్రమాన్ని ఆన్ లైన్లో నిర్వహించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలోని టీఎంసీజీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి డాక్టర్ మాథ్యూ మాట్లాడుతూ, ఒక బలమైన రెస్యూమే ఇంటర్వ్యూ అవకాశాన్ని కల్పించగలిగినప్పటికీ, ఒక అభ్యర్థికి తుది ఉద్యోగ ఆఫర్ లభిస్తుందా, లేదా అనేది తరచుగా హెచ్‌ఆర్ రౌండే నిర్ణయిస్తుందని ఆమె పేర్కొన్నారు.

హెచ్‌ఆర్ ఇంటర్వ్యూల సమయంలో రిక్రూటర్లు నిజంగా ఏమి చూస్తారో అర్థం చేసుకోవడంలో విద్యార్థులకు సహాయపడటంపై ఈ ముఖాముఖి కార్యక్రమం దృష్టి సారించింది. ఇందులో సమర్థవంతమైన స్వీయ పరిచయాలు, బలాలు, బలహీనతలు, విజయాలు, కెరీర్ లక్ష్యాలపై సాధారణంగా అడిగే ప్రశ్నలకు సమాధానమిచ్చే వ్యూహాలు, ఆత్మవిశ్వాసంతో మాట్లాడే పద్ధతులు, ఇంటర్వ్యూ పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేసే సాధారణ తప్పుల వంటి అంశాలను చర్చించారు. విద్యార్థులు తమ స్వభావానికి అనుగుణంగా సహజ సిద్ధంగా వ్యవహరించాలని, తమ ఆకాంక్షలను సమర్థవంతంగా వ్యక్తీకరించాలని, ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలని డాక్టర్ మాథ్యూ ప్రోత్సహించారు. సాంకేతిక నైపుణ్యం అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందని, అయితే సంభాషణా నైపుణ్యాలు, సరైన వైఖరి అభ్యర్థులకు వాటిని దక్కించుకోవడంలో సహాయపడతాయని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సెషన్ ఆసక్తికరమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ముగిసింది. దీనిలో విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, నియామక ప్రక్రియపై ఆచరణాత్మక అవగాహన పొందారు. ఈ కార్యక్రమం తమ ఇంటర్వ్యూ సన్నద్ధతను మెరుగుపరిచినందుకు, రాబోయే ప్రాంగణ నియామకాల కోసం ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేసినందుకు, ఇందులో పాల్గొన్న విద్యార్థులు కృతజ్ఞతలను తెలియజేశారు.ం



## మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నాం

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

కుత్బుల్లాపూర్ జూలై 08(వాయిస్ టుడే): 293 - సూరారం డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మౌలిక వసతుల కల్పనతోనే అభివృద్ధి సాధ్యమని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనను అభివృద్ధి పరుస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి కాలనీ ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డీఈఈ అనురాగ్, వాటర్ వర్క్స్ డీజిఎం రవి నాయక్, మేనేజర్ రోహిణి, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి, కోల రవీందర్ ముదిరాజ్, సిద్ధిక్, కోల శ్రీకాంత్, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, యోగ మల్లేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధకు అండగా... చివరి ప్రయాణంలో తోడుగా నిలిచిన MDR ఫౌండేషన్



పటాన్ చెరు (వాయిస్ టుడే): అమీన్పూర్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపంలో గత వారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి దురదృష్టవశాత్తు మృతి చెందాడు. స్థానికులు ద్వారా సమాచారం అందించగా ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టి, మృతుడి వివరాలు తెలుసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే నాలుగు రోజుల పాటు ఎవరూ ఆయనను గుర్తించకపోవడంతో పాటు, ఎలాంటి మిస్సింగ్ కేసు కూడా నమోదు కాకపోవడంతో ఆయన అనాధగానే మిగిలిపోయారు. విషయాన్ని తెలుసుకున్న MDR ఫౌండేషన్ మానవీయ దృక్పథంతో ముందుకు వచ్చి, ఆ అనాధ మృతదేహానికి అన్ని సంప్రదాయాల ప్రకారం గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది. జీవించి ఉన్నప్పుడు సేవ చేయడం ఎంత గొప్పదో... చివరి క్షణంలో గౌరవప్రదమైన వీడ్కోలు ఇవ్వడం కూడా అంతే గొప్ప మానవత్వం. ఎవరికీ చెందని వారికీ అండగా నిలుస్తూ, అనాధలకు చివరి సంస్కారాలు నిర్వహించడం వీణ= ఫౌండేషన్ తన సామాజిక బాధ్యతగా భావిస్తూ నిరంతరం సేవలందిస్తోంది.

మానవత్వమే మా మతం...

సేవే మా లక్ష్యం. MDR Foundation సేవలో ఎప్పుడూ ముందుంటుంది.




## బండ్లగూడలో ప్రత్యేక SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటరు నమోదు, ఓటర్ సెర్చ్ కార్యక్రమం

పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సూచనల మేరకు, జేపీ కాలనీ డివిజన్ అధ్యక్షులు భరత్ కుమార్ ఆధ్వర్యంలో బండ్లగూడలోని హనుమాన్ ఆలయం వద్ద ఓటరు నమోదు SIR ఎన్యూమరేషన్ ఫారం ఫిల్లింగ్ (Enumeration Form Filling) మరియు ఓటర్ సెర్చ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఓటరు నమోదు ఫారాలను నింపించడంతో పాటు, వారి ఓటరు వివరాలను పరిశీలించారు. ఓటరు జాబితాలో పేరు లేని అర్హుల వివరాలను సేకరించి, వాటిని నమోదు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రతి అర్హులైన పౌరుడు తన ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో తన పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని నాయకులు సూచించారు. ఈ క్రమంలో అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ విషయమై మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ SIR ఓటరు నమోదు, కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పకుండా పాల్గొనాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్కరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా జాగ్రత్త పడాలని అన్నారు.అవసరమైన ప్రత్యేక శిక్షణ ఇవ్వబడిన దీ=హా కార్యకర్తలు సహాయపడతారని అన్నారు.భారతీయ పౌరులుగా ఓటు మన హక్కు అని దానిని ఎంతమాత్రం అశ్రద్ధ చేయకూడదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ డివిజన్ అధ్యక్షులు భరత్ కుమార్,గొల్ల కృష్ణ యాదవ్,లక్ష్మణ్ యాదవ్,సురేష్ రెడ్డి,అఫ్జల్ , ఊర్మిళ ,షాబెర తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సాయి నగర్ బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌కు రూ.45 లక్షలు మంజూరు

**- నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన కోలన్ హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్ జులై 08(వాయిస్ టుడే ): సాయి నగర్, బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో బాల బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి కృషితో ప్రభుత్వం రూ.45 లక్షలు మంజూరు చేసింది. ఈ సందర్భంగా బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీ కమిటీ స్థలంలో కోలన్ హన్మంత్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీ కమిటీ సభ్యులు, కాలనీ నివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## పరిశుభ్రత పచ్చదనం ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక పర్యటన**

**కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ శైలజ**

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జూలై 08 : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్ పీర్జాదిగూడ పరిధిలోని బుద్ధ నగర్ కాలనీలో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ ఆకస్మిక పర్యటన చేశారు. కాలనీలో జరుగుతున్న పారిశుధ్యం, మొక్కల పెంపకం, డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్ల నిర్వహణ, తదితర అంశాలపై పర్యవేక్షించారు. సంబంధిత అధికారులు, ప్రజలతో పలు సమస్యలను తెలుసుకుని సూచనలు, సలహాలు చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, పచ్చదనం పరిశుభ్రంపై ప్రజల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, జంగారెడ్డి, ఇంద్రారెడ్డి, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

**వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మహానేత స్మృతికి ఘన నివాళులు**

**చింతల నిర్మల రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్, తెలంగాణ**



బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జులై 08 : రైతు సంక్షేమాన్ని తన పాలనకు కేంద్రబిందువుగా నిలిపి, పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పరిపాలన సాగించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన పవిత్ర స్మృతికి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, పేదల అభివృద్ధి, గ్రామీణ ప్రగతి, సామాజిక న్యాయం కోసం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు.ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, సేవనే పరమావధిగా భావించిన మహోన్నత నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజల పట్ల ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం, సేవా తపన భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆ మహానేత ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగడం ప్రతి ప్రజాప్రతినిధి, ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.రైతు హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన పవిత్ర స్మృతికి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి వినమ్ర నివాళులు అర్పించారు.

## ఎస్ఐఆర్ అమలులో లోపాలు సరిదిద్దాలి

**బీజేపీ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు బలరాం**



పటాన్ చెరు (వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--ఎస్ఐఆర్) కార్యక్రమం సమర్థవంతంగా అమలు కాకపోవడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు, శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం పేర్కొన్నారు.తన నివాసంలో బుధవారం ఆయన మాట్లాడుతూ... ఎస్ఐఆర్ ,ఎన్యుమరేషన్ దరఖాస్తులను నింపడం లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వం, ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రతి బూత్ పరిధిలో 2002 ఓటరు జాబితాలను పోస్టర్ల రూపంలో ప్రదర్శించాలని సూచించారు. దీంతో ప్రజలు తమ వివరాలను సులభంగా పరిశీలించుకుని దరఖాస్తులను సక్రమంగా నింపుకునే అవకాశం ఉంటుందన్నారు.బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)తో పాటు మరో అధికారిని నియమించి, ఎస్ఐఆర్ దరఖాస్తులను ప్రభుత్వ సిబ్బందే నింపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం ప్రజలు తెలిసీ తెలియక ఫారాల్లో పొరపాట్లు చేసే అవకాశం ఉందని, అలాంటి తప్పిదాల వల్ల నిజమైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల ప్రతి బూత్ లో అదనపు అధికారిని నియమించి, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు దరఖాస్తులను స్వయంగా ప్రభుత్వ అధికారులు నింపే విధంగా చర్యలు చేపట్టాలని ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వాన్ని బలరాం విజ్ఞప్తి చేశారు. దీంతో ఓటర్లకు ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమం పారదర్శకంగా, సమర్థవంతంగా అమలవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
గురువారం 9 జూలై 2026



## ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు

### విగ్రహానికి నివాళులర్పించిన బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 8(వాయిస్ టుడే): దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రివర్యులు, ప్రజల మనిషి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజ సకవర్గం 295,,277 డివిజన్ మహదేవపురం లోడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి. రైతులకు ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు వడ్డీ లేని రుణాలు లి2 రూ;లి కిలో బియ్యం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ,ఆరోగ్యశ్రీ పథకాలను ప్రజలకు అందించిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు రాష్ట్రాల తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహనీయుడు రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో వారితో పాటు డివిజన్ నాయకులు శివారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సాదు యాదవ్ నరసింహారెడ్డి జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి సల్మాన్ రాజ్ కృష్ణ యాదవ్ యూత్ నాయకులు నిఖిల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు వివిధ సంఘాల నాయకులు మరియు కాలనీ వాసులు కలిసి కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు



## దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి

### నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు డప్పు రాజు

పటాన్ చెరు (వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉన్న వైఎస్ఆర్ చిత్రపటానికి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు పాల్గొనిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో సేవలు ఎన్నో అభివృద్ధి ఫలాలు ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థులకు 108 అంబులెన్సులు ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో హైదరాబాద్ లో ఓఆర్ఆర్ ఎన్నో బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మహా నాయకుడిని స్మరిస్తూ ఈరోజు ఆయన జయంతి సందర్భంగా ఘనంగా పటాన్చెరు పట్టణంలో మరియు బీరంగూడ కమాన్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.



## నాగారం శిల్పా రోడ్ యూటర్న్ అంశంపై ట్రాఫిక్, పోలీస్ అధికారులతో స్థానికుల సమావేశం

నాగారం, జూలై 8:-(వాయిస్ టుడే): ఈసిఐఎల్ - నాగారం ప్రధాన రోడ్డులో మంగళవారం మార్కెట్ సమీపంలోని శిల్పా రోడ్, కళ్ళు కాంపౌండ్ వద్ద యూటర్న్ తాత్కాలికంగా మూసివేయడం అంశంపై ట్రాఫిక్ సీఐ శివకుమార్, కీసర ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, గత కొన్ని రోజులుగా పలుమార్లు సమీక్షలు నిర్వహించి, అన్ని కోణాల్లో ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తగ్గే విధంగా భవిష్యత్తులో సరైన ప్రదేశంలో యూటర్న్ ఏర్పాటు చేసే అంశంపై అధికారులు పరిశీలన చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం శిల్పా రోడ్‌లో ట్రాఫిక్ సాఫీగా సాగుతోందని, ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించడం కంటే కొంత దూరం వెళ్లి సురక్షితంగా యూటర్న్ తీసుకోవడం మంచిదని, ప్రజల ప్రాణాల కంటే ఏ సౌకర్యమూ ముఖ్యమేమీ కాదని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడిగా, తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జాయింట్ సెక్రటరీ గంద్ర కమలాకర్ పటేల్, ట్రాఫిక్ సీఐ శివకుమార్, కీసర ఎస్ఐ శ్రీనివాస్ ప్రజల భద్రత కోసం వివరించిన అంశాలను స్వాగతిస్తున్నామని, ప్రజల ప్రాణ రక్షణ కోసం అధికారులు తీసుకునే నిర్ణయాలకు మా పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేసినట్లు కమలాకర్ తెలిపారు. ప్రజల భద్రతే ప్రథమని, సురక్షిత ప్రయాణమే అందరి లక్ష్యం అన్నారు.

# డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం: బండి రమేష్



కూకట్‌పల్లి: జూలై 8(వాయిస్ టుడే): దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రి నగర్, అల్లాపూర్, కెపిహెచ్‌బి, ప్రశాంత్ నగర్, ఆంజనేయ నగర్ తదితర ప్రాంతాల్లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించి కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.

రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు వంటి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ద్వారా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, మహానేత చూపిన మార్గంలోనే ప్రజాసేవ కొనసాగిస్తామని బండి రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు.



## మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 8(వాయిస్ టుడే ): మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ప్రగతి నగర్‌లోని వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చౌరస్తా వద్ద ప్రగతి నగర్ (276) డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన జయంతి కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిలుగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేసి ఆయన ప్రజాసేవలను, సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. హన్మంతన్న మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని పేర్కొన్నారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఇలా సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమమే ధ్యేయంగా అనేక ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని అన్నారు. వైఎస్సార్ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసిన వైఎస్సార్ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## నాగారం, రాంపల్లి పాఠశాలలో శ్రీ భవానీ నాగలింగేశ్వరాలయంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

నాగారం, జూలై 8:-(వాయిస్ టుడే): రాంపల్లిలోని శ్రీ భవానీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం నాడు ఆలయం తరుపున విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాపరెడ్డి తెలిపారు. దేవాలయం తరపున 2000 మంది పిల్లలకి నాగారం మున్సిపాలిటీలో గల హై స్కూల్ ప్రైమరీ స్కూల్ మరియు రాంపల్లి లో గల హై స్కూల్ ప్రైమరీ స్కూల్ పిల్లలకి దేవాలయం తరపున నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించిన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కీసర ఎమ్మార్వో యాదిరెడ్డి హాజరై బుక్స్ పంపిణీ చేసారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఇతర పుర ప్రముఖులు హాజరై జయప్రదం చేసారని శ్రీ భవాని నాగలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాపరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## కీసర ఎస్సీ మాదిక శ్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలి



నాగారం, జూలై 8:-(వాయిస్ టుడే): కీసర గ్రామం ఎస్సీ మాదిగ శ్మశాన వాటికలో ప్రాథమిక సౌకర్యాల కొరత గురించి బుధవారం ఉదయం కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, కీసర శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ ప్రధాన కార్యదర్శి కుంటోళ్ళ సత్య నారాయణ, ఎర్ర సాయిలు కీసర గ్రామంలోని ఎస్సీ మాదిగ శ్మశాన వాటికను సందర్శించారు. గత కొన్ని నెలలుగా అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఎస్సీ మాదిగ శ్మశాన వాటికలో స్నానపు గదులు, నీటి సంపులు అసంపూర్తిగా ఉన్నాయని, ముఖ్యంగా మహిళల కోసం రూపొందించిన స్నానపు సౌకర్యాలు లేవు దీనివల్ల అంత్యక్రియ సమయంలో మహిళలు బహిరంగంగా స్నానం చేయలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పచ్చదనం సంరక్షణకు అవసరమైన మొక్కల ఏర్పాట్లు లేకపోవడం వల్ల శ్మశాన వాతావరణం నిరాశాజనకంగా ఉందన్నారు. శ్మశాన వాటిక వద్ద కాంపౌండ్ వాల్ గోడ ఎత్తుగా పెంచుట, గేట్లు విరిగి ఉన్నాయని, శుద్ధి టాయిలెట్లు, మరియు ఒక వెయిటింగ్ రూం, షెడ్ వంటి ప్రాథమిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని వారన్నారు. ప్రస్తుతం ఉన్న అసంపూర్తి పనుల పర్యవేక్షణ తక్షణం చేపట్టాలని పనులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున సామూహిక నిరసన చేపడుతామని హెచ్చరించారు.



## నాగారంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

నాగారం, జూలై 8:-(వాయిస్ టుడే): కీసర మండలం నాగారం గ్రామంలోని సర్వే నెంబర్ 87/2లో ప్రభుత్వ సీలింగ్ భూమిపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ, హైడ్రా అధికారులు కూల్చివేసారు. ఈ చర్యతో సుమారు రూ. 3.5 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కీసర తహసీల్దార్ యాదగిరిరెడ్డి హెచ్చరించారు.

# వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి




కూకట్‌పల్లి: జూలై 8(వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి నగర్ రోడ్ నంబర్-11, బీ-బ్లాక్‌లో వైఎస్సార్ వీరాభిమాని తెట్టెభావి ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర నగర్ (కూకట్‌పల్లి) డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల గుండెల్లో ఆయన ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆపాల వెంకట్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజు, చందు, డివిజన్ వాసులు, కాంగ్రెస్ నాయకులు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

వాయిస్





## ఆంధ్ర-తెలంగాణ రాధా-రంగా మిత్రమండలి ధర్మ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నారాయణ జయప్రకాశ్ నియామకం

కూకట్‌పల్లి: జూలై 08(వాయిస్ టుడే): ఆంధ్ర--తెలంగాణ రాధా--రంగా మిత్రమండలి ధర్మ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించిన సంస్థ వ్యవస్థాపకులు పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి)కు నారాయణ జయప్రకాశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రంగా అభిమానుల సేవలో అంకితభావంతో పనిచేస్తానని, సంస్థ అభివృద్ధికి తన వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఆయన ఆర్కెపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ప్రజలకు, రంగా అభిమానులకు మరింత సేవ చేయాలని ఆర్కెపూడి గాంధీ సూచిస్తూ ఆశీర్వదించారు. అలాగే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావును కలిసి ఆయన ఆశీర్వాదాలు కూడా పొందారు. అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, అభిమానులకు ఎల్లప్పుడూ సేవ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కోశాధికారి రొక్కం శంకర్, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు ద్రాక్ష వేణి, తెలంగాణ కార్యదర్శి దామెర్ల రామచంద్ర, శేరిలింగంపల్లి అధ్యక్షుడు సురేష్, నాగరాజన్, జిల్లెల దేవరాజులు, పార్థసారథి, రంగా అభిమానులు అల్లూరి రామ్ రాజ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు నర్సింగ్ రావు, సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నారాయణ జయప్రకాశ్ సంస్థ అభివృద్ధికి, ప్రజా సేవకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని మరోసారి పునరుద్ఘాటించారు.




## ఓయూలో ముగిసిన ఓజస్ 2K26

**ఉత్సాహంగా పాల్గొన్న వివిధ కళాశాలల విద్యార్థులు..**

**హాజరైన ప్రముఖ కవి, గాయకులు జయరాజు..**

సికింద్రాబాద్, జులై 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో లిటరరీ, అకాడమిక్, కల్చరల్ పోటీలకు సంబంధించిన " ఓజస్ 2ఖ26 " బుధవారం రాత్రి ఘనంగా ముగిసింది. నగర వ్యాప్తంగా 30 కళాశాల నుంచి వందలాది మంది విద్యార్థులు హాజరై వివిధ పోటీల్లో పాల్గొన్నారు. బుధవారం రాత్రి ఆర్ట్స్ కళాశాల ఆవరణలో రెండో రోజు జరిగిన సభకు ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, గాయకులు జయరాజు హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఓయూ విద్యార్థుల ఉద్యమ స్ఫూర్తిని కొనియాడుతూ కల్చరల్, లిటరరీ, అకాడమిక్ ఫెస్ట్ నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. అలాగే అతిథిగా వ్యాపారవేత్త కే.అంజిరెడ్డి హాజరయ్యారు. సభకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి . కాశీం అధ్యక్షత వహించారు. రెండు రోజులపాటు "ఓజస్2ఖ26" వివిధ పోటీల్లో పాల్గొని విజేతలైన విద్యార్థులకు అతిథులు, ప్రిన్సిపాల్ కలిసి బహుమతులను అందజేశారు.

## నకిలీ పత్రాలతో భూ కబ్జా యత్నం కేసులో నిందితుడి అరెస్ట్

**చిలకలగూడ పోలీసుల చర్య..**

**ఫోర్జరీ, నకిలీ ఒప్పందానికి సాక్షిగా సంతకం చేసిన వ్యక్తి అరెస్ట్..**



సికింద్రాబాద్, జూలై 8 (వాయిస్ టుడే ప్రతినిధి): సీతాఫల్‌మండిలోని ఓ ఇంటిని నకిలీ అమ్మకపు ఒప్పందం ద్వారా అక్రమంగా కబ్జా చేసుకునేందుకు జరిగిన ప్రయత్నానికి సంబంధించిన కేసులో చిలకలగూడ పోలీసులు మరో నిందితుడిని అరెస్ట్ చేశారు. చెన్నైలో నివాసముంటున్న పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఎస్.వి. సులోచన వాసుదేవన్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఏ-4 నిందితుడు రాజం ఇలేష్ యాదవ్ (61)ను బుధవారం అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసుల వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌కు దూరంగా ఉన్న సమయంలో, ఆమె ఇంట్లో అద్దెకు ఉంటున్న అల్లబోయిన పద్మావతి అలియాస్ పద్మరాజ్యం తన సహచరులతో కలిసి 2017 ఫిబ్రవరి 2 తేదీతో నకిలీ అమ్మకపు ఒప్పందం సృష్టించి ఆస్తిని కబ్జా చేసుకునేందుకు ప్రయత్నించారు. దర్యాప్తులో, ఫిర్యాదుదారు తన సమక్షంలో సంతకం చేయనప్పటికీ తెలిసి కూడా రాజం ఇలేష్ యాదవ్ ఆ నకిలీ పత్రంపై సాక్షిగా సంతకం చేసినట్లు నిర్ధారణ అయింది. విచారణలో అతడు ఈ విషయాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. చిలకలగూడ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ వి. రామకృష్ణ మాట్లాడుతూ ఇతరుల ఆస్తులను కబ్జా చేసేందుకు నకిలీ పత్రాలు సృష్టించడం, వాటిపై సాక్షిగా సంతకాలు చేయడం లేదా వినియోగించడం వంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సయ్యద్ నయీమ్ ఉద్దీన్‌కు సన్మానం

జూబ్లీహిల్స్ 8 జులై (వాయిస్ టుడే) ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన సయ్యద్ నయీమ్ ఉద్దీన్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న సయ్యద్ నయీమ్ ఉద్దీన్‌కు డివిజన్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని సయ్యద్ నయీమ్ ఉద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మిషన్ హరితోదయం కార్యక్రమం ఘనంగా నిర్వహించిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ - యూసుఫ్‌గూడ బ్రాంచ్

జూబ్లీహిల్స్ 8 జులై (వాయిస్ టుడే ) యూసుఫ్‌గూడ, హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం మరియు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో శ్రీ చైతన్య టెక్నో స్కూల్, యూసుఫ్‌గూడ బ్రాంచ్ ఆధ్వర్యంలో "మిషన్ హరితోదయం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. డబ్ల్యూ. జి. ప్రసన్న కుమార్, సీనియర్ సోషల్ సైంటిస్ట్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, సనత్‌నగర్, హైదరాబాద్ హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా స్వాతి (ప్రాజెక్ట్ మేనేజర్) మరియు జి. నాగరాజు (పోలీస్ శాఖ) పాల్గొన్నారు. ముఖ్య అతిథి డా. డబ్ల్యూ. జి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, "భూమి మన తల్లితో సమానం. భూమిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి వ్యక్తి సంవత్సరానికి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలి. 'మన భూమి -- మన బాధ్యత' అనే నినాదంతో అందరం కలిసి మొక్కలు నాటి భావితరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం" అని పిలుపునిచ్చారు.

పాఠశాల ప్రిన్సిపాల్ నీలావతి మాట్లాడుతూ, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నిర్వహిస్తున్న స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్లో భాగంగా "మిషన్ హరితోదయం" అనే మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని అతిథులు, పాఠశాల యాజమాన్యం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివ రామకృష్ణ ఆర్.ఐ.హరికృష్ణ కోఆర్డినేటర్ రాజ్ కుమార్ ప్రిన్సిపాల్ నీలావతి, డీన్ రమేష్, లీడ్ ఇన్‌చార్జ్ హేమలత, సీసీఏ ఇన్‌చార్జ్ రుక్మిణి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.







## ఘనంగా దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

నాచారం (వాయిస్ టుడే): మాణిక్యేశ్వరి నగర్ కమాన్ వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆదం సంతోష్ హాజరై వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం తార్నాక వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆదం సంతోష్ నాయకులు మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమానికి విశేష సేవలందించిన మహానేత అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అలకుంట గణేష్ ,గండికోట కుమార్,ఎ.లింగయ్య,జి. వెంకటేష్, వెంకటేష్ ,నర్సింహ, అనిల్ కుమార్ బి. వెంకటేష్,అశోక్,వర్ధరాజ్ పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి, మూసాపేట్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులుగా కావేటి నాగార్జున, తూమ్ సంతోష్ కుమార్

**-- శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయులు**

కూకట్‌పల్లి: జూలై 8(వాయిస్ టుడే): కూకట్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కావేటి నాగార్జున, మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా తూమ్ సంతోష్ కుమార్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు పాత్రికేయులు దాదే వెంకట్, పంతం వెంకటేష్, ఆర్కే రాజు, కుల్ల రాజు, పగడాల వెంకటేష్ మూసాపేట్‌లోని వారి కార్యాలయంలో కలిసి నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే తమ రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీకి చేరువ చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ప్రజల సేవలోనూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలోనూ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తామని మరోసారి హామీ ఇస్తూ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.




## ప్రజలందరికీ బిఎల్వోలు సహకరించాలి

**మేకల సారంగపాణి**

సికింద్రాబాద్, జులై 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అధికారులు ప్రజలందరికీ సహకరించాలని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఈఆర్వో జ్యోతి కి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని చాలా పోలింగ్ బూత్ లలో ఇప్పటికి ప్రజలకు ఓటరు నమోదు పత్రాలు ఎన్యూమరేషన్ ఫారం లు అందలేదని, చాలామంది ప్రజలకు వీఆర్వోలు ఫారం లు అందజేయలేదని తెలియజేశారు. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ ఎంతో పారదర్శకంగా మార్గదర్శం చేసినప్పటికీ జరగవలసిన ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే అధికారులు సరిదిద్దుకోవాలని మేకల సారంగపాణి తెలిపారు. అధికారులు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు భద్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పత్రాలు సరిగా నింపాలని కోరారు. దొంగ ఓట్లను తొలగించడంలో అధికారులు సహకరించాలని కోరారు. చనిపోయిన వారి ఓటు, బదిలీ అయిన ఓట్లను గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ జ్యోతి స్పందిస్తూ తప్పకుండా చర్యలు చేపట్టి సరైన న్యాయం చేస్తానని ప్రతి ఒక్కరి ఓటును కాపాడాల్సిన బాధ్యత మా పై ఉందని, సక్రమంగా ఈ కార్యక్రమాన్ని విజవంతం చేస్తామని, అందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రకాష్ గౌడ్, నాగారం శ్యామ్, కన్నాభిరామ్, హనుమంతు ముదిరాజ్, సాయి దత్తు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ గూటికి మాజీ ఉప సర్పంచ్ భూమిరెడ్డి మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



బోయినపల్లి జులై 8 (వాయిస్ టుడే ప్రతినిధి) : చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీల ముఖ్య నాయకులు హస్తం గూటికి చేరుకుంటున్నారు. ఇందులో భాగంగానే, బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ అమిరిశెట్టి భూమిరెడ్డి బుధవారం బోయినపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అమిరిశెట్టి భూమిరెడ్డి గారికి పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పక్షపాత పాలన సాగుతోందన్నారు. చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూల గ్రామాల అభివృద్ధికి తాము చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి, నిబద్ధత గల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడం శుభపరిణామమన్నారు. పార్టీ నమ్ముకుని వచ్చిన ప్రతి కార్యకర్తను, నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం అమిరిశెట్టి భూమిరెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వాన్ని బలపరుస్తూ, మల్కాపూర్ గ్రామ ప్రగతికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగయ్య , పురషోతం రెడ్డి ,తిరుపతి రెడ్డి ,లక్ష్మా రెడ్డి గార్లతో పాటు మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## 1 నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

### హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రభుదాస్



హుజూరాబాద్ జూలై 8 (వాయిస్ టుడే): సమాజంలో ఉన్న 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రభుదాస్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నులిపురుగుల నివారణ దినోత్సవ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఈ నెల 13న ఆల్ బెండజోల్ మాత్రలను వేయాలని అన్నారు. నులిపురుగుల వల్ల పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని దానివల్ల రక్తహీనత తదితర వ్యాధులు సక్రమిస్తాయన్నారు. పిల్లలు తమ గోర్లను శుభ్రంగా ఉంచుకోవాలని బహిరంగ మలవిసర్జన మానుకోవాలని భోజనం చేసే ముందు చేతులు కడుక్కోవాలి అన్నారు. హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత మాట్లాడుతూ.... ఆరోగ్యకరమైన అలవాట్లు పిల్లలకు ఉంటే ఆనందకరమైన బాల్యం అవుతుందని అన్నారు. మనమంతా కలిసి ఆరోగ్యకరమైన భవిష్యత్తు ను నిర్మించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ మధు, హుజురాబాద్ బస్తీ దవాఖాన వైద్యాధికారిని డాక్టర్ జరీనా, విజేందర్ రెడ్డి, సిఆర్పిలు గూండా రాజిరెడ్డి, రంగు దామోదరచారి తదితరులు పాల్గొన్నారు.



## 21వ డివిజన్‌లో రూ.39.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ ప్రారంభం

కరీంనగర్,జూలై 08(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 21వ డివిజన్‌లో రూ.39.80 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ పనులను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించిన రహదారి, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు.అదే సందర్భంగా 9వ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు.నగరంలోని ప్రతి కాలనీకి సమాన ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా రోడ్లు, డ్రైన్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెప్పారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను గుర్తించి సత్వరమే పరిష్కరించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ప్రజల సహకారంతోనే కరీంనగర్‌ను పరిశుభ్రమైన, సుందరమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దగలమని అన్నారు.అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన మేయర్,అధికారులు ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం స్థానిక ప్రజలు తమ ప్రాంతంలో నాణ్యమైన అభివృద్ధి పనులు చేపట్టినందుకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం,22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి,పడిశెట్టి భూమయ్య, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు,డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.





# కల్తీ నూనెలు, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు

### మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి

జమ్మికుంట జూలై 8 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాలు,, బజ్జీ బండ్లు, తోపుడు బండ్ల నిర్వాహకులతో పాత మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ జి. మల్లికార్జున స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాల తయారీలో ఎట్టి పరిస్థితుల్లోనూ కల్తీ నూనెలు లేదా పలుమార్లు వాడిన వంట నూనెను ఉపయోగించరాదని సూచించారు. పామాయిల్‌కు బదులుగా డబుల్ ఫిల్టర్ పల్లి నూనె లేదా సన్‌ఫ్లవర్ నూనె వంటి నాణ్యమైన వంట నూనెలను మాత్రమే వినియోగించాలని తెలిపారు.

సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు. ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లలో టిఫిన్లు ఇవ్వకూడదని, ఆకులు లేదా పర్యావరణహిత పాత్రల్లో మాత్రమే ఆహారాన్ని అందించాలని సూచించారు. టీ స్టాళ్లలో టీని గాజు లేదా స్టీల్ గ్లాసుల్లో మాత్రమే అందించాలని తెలిపారు. వారం రోజుల తర్వాత ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు లేదా ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే రూ.1,000 నుంచి రూ.2,000 వరకు జరిమానా విధించడంతో పాటు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా బజ్జీ బండ్లు, హోటళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా చేతులకు గ్లౌజులు, తలకు హెడ్ క్యాప్, ముఖానికి మాస్క్ ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, సదానందం, హోటల్ యజమానులు, బజ్జీ బండ్ల నిర్వాహకులు, తోపుడు బండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.




## కరీంనగర్‌ను 'క్లీన్,గ్రీన్ సిటీ'గా తీర్చిదిద్దుదాం

### నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

### వనమహోత్సవంలో 4 లక్షల మొక్కలు నాటే బృహత్తర ప్రణాళిక

కరీంనగర్,జూలై 08(వాయిస్ టుడే): వర్షాకాలం ముందస్తు ప్రణాళికలో భాగంగా నిర్వహించనున్న వనమహోత్సవ కార్యక్రమంపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్‌లిఅధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కరీంనగర్‌ను పరిశుభ్రమైన 'క్లీన్ సిటీ'గా కొనసాగించడమే కాకుండా, పచ్చదనంతో కళకళలాడే 'గ్రీన్ సిటీ' గా తీర్చిదిద్దడం నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం, సమృద్ధిగా ఆక్సిజన్ అందేలా రాబోయే ఐదేళ్లలో నగరాన్ని పూర్తిస్థాయి గ్రీన్ సిటీగా మార్చేందుకు వనమహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా 4 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో సుమారు 3 లక్షల మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేయనున్నారు.ప్రతి ఇంటికి మూడు పండ్ల లేదా పూల మొక్కలను అందించనున్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక డీజిల్ ఆటోల ద్వారా మొక్కలను నేరుగా వారి ఇళ్ల వద్దకే పంపిణీ చేసే ఏర్పాట్లు చేస్తున్నారు.మిగిలిన ఒక లక్ష మొక్కలను నగరంలోని ఖాళీ స్థలాలు,ప్రధాన రహదారుల ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ రూపంలో నాటనున్నారు. కొత్తగా నగరంలో విలీనమైన మల్కాపూర్,కొత్తపల్లి,గోపాలపురం, దుర్షేడ్,బొమ్మకల్ తదితర గ్రామాల్లో విస్తృత స్థాయిలో ప్లాంటేషన్ చేపట్టాలని నిర్ణయించారు.ముఖ్యంగా 50 అడుగులు,100 అడుగుల రహదారుల ఇరువైపులా మొక్కలు నాటడంతో పాటు,చెరువు కట్టలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల్లో కూడా పెద్దఎత్తున మొక్కలు నాటనున్నారు. స్థానిక కార్పొరేటర్లు,అధికారులు, సిబ్బంది సమన్వయంతో అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు.శివారు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలను గుర్తించి బ్లాక్ ప్లాంటేషన్ చేపట్టాలని నిర్ణయించారు.ఈ ప్లాంటేషన్‌లో అధిక సంఖ్యలో పండ్ల మొక్కలు పెంచడం ద్వారా కోతులు నగర జనావాసాల్లోకి రాకుండా నియంత్రించవచ్చని మేయర్ తెలిపారు.మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్న మేయర్,మొక్కలకు నిరంతర నీటి సరఫరా కోసం ఇప్పటికే ఐదు బోరుబావులు మంజూరు చేసినట్లు తెలిపారు.నీటి ట్యాంకర్లపై ఆధారపడకుండా పైపుల ద్వారా డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని అమలు చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకొని అధికారులు,ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ స్థానిక కార్పొరేటర్లు,డీఈలతో సమన్వయం చేసుకొని మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని మేయర్ ఆదేశించారు.ఖర్చు చేసిన ప్రతి రూపాయికి, నాటిన ప్రతి మొక్కకు సార్థకత చేకూరేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేసి కరీంనగర్‌ను ఆకుపచ్చని నగరంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,అదనపు కమిషనర్లు సువార్త,మొహమ్మద్ అయాజ్, ఇంజినీరింగ్ అధికారు,సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా జిల్లా వ్యాప్తంగా "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కరీంనగర్, జూలై 08(వాయిస్ టుడే): గత 36 సంవత్సరాలుగా నరేందర్ రెడ్డి విద్యారంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని మరియు వారి ద్వారానే తెలంగాణ రాష్ట్ర విధానంగానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని వారి అభిమానులు వారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధింపచేస్తూ,భారతదేశంలోని ప్రతిసాత్మక విద్యాసంస్థల్లో స్థిరపరుస్తూ ఉత్తమమైన స్థానాలు సీత కేటాయింపుతో అత్యుత్తమ స్థానాన్ని కైవసం చేసుకోవడం వారికే సొంతమని హర్షం వ్యక్తం చేశారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిననరేందర్ రెడ్డి నేడు తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి ఐకాన్ గా మారడం వారి కష్టానికి ప్రతిఫలమని మరియు చేసే కృషికి అద్భుతమైన ఫలితమని వారు చెప్పారు.రాజకీయాల్లో సైతం తన ముద్ర వేసుకుంటూ కార్యకర్తల హృదయాల్లో జరిగిన ముద్ర వేసుకుంటున్నారని చెప్పారు సౌమ్యునైన నరేందర్ రెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి మరియు వారు భవిష్యత్తులో అత్యుత్తమ స్థానాలను ఉండాలని ఆకాంక్షిస్తున్నామని కార్యకర్తలు కోరారు.

## ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



కరీంనగర్, జులై 08(వాయిస్ టుడే): ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ ఊటుకూరు నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలోని మార్కెట్ రోడ్డులోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుల చేత ప్రత్యేక అర్చనలు,అభిషేకాలు నిర్వహించి నరేందర్ రెడ్డి ఆయురారోగ్యాలు,దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఈ సందర్భంగా వెన్నం రజిత రెడ్డి మాట్లాడుతూ విద్యా,సామాజిక సేవా రంగాల్లో నరేందర్ రెడ్డి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి,గన్ను మహేశ్వర్ రెడ్డి,శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షురాలు సత్యలక్ష్మి,మమత, వెంకటలక్ష్మి, ఉమా,సబిత, వసంత, స్వరూప, సంపూర్ణ, పద్మ,వాణి, మున్నా పాల్గొన్నారు.

# జమ్మికుంట వాసికి దక్కిన అరుదైన గౌరవం

### భారతీయ పేటెంట్ (ఉత్పత్తి మేదో సంపత్తి హక్కు) సాధించిన డాక్టర్ లింగారెడ్డి

జమ్మికుంట జూలై 8 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామ నివాసి అయిన డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డికి భారత ప్రభుత్వ మేదో సంపత్తి హక్కుల విభాగం భారతీయ పేటెంట్ (ఉత్పత్తి మేదోసంపత్తి హక్కు) ను మంజూరు చేసింది. "స్మార్ట్ ఇన్వెంటరీ కంట్రోల్ డివైస్ ఫర్ స్మాల్ బిజినెస్ స్టాక్ అండ్ ఆర్డర్ ఫ్లో మేనేజ్‌మెంట్" అనే ఆవిష్కరణకు లింగారెడ్డి బృందానికి భారతీయ పేటెంట్ లభించింది. చిన్న వ్యాపార సంస్థలలో స్టాక్(సరుకు) నిర్వహణ,, ఇన్వెంటరీ ( సరుకు నిల్వల)పర్యవేక్షణ మరియు ఆర్డర్ ప్రవాహాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ పరికరం రూపొందించబడింది. ఈ ఆవిష్కరణ ద్వారా మానవ తప్పిదాలు తగ్గడం, స్టాక్ కొరత లేదా అధిక నిల్వలను నివారించడం, వ్యాపార సామర్థ్యాన్ని పెంచడం సాధ్యమవుతుంది. ఇది రియల్-టైమ్ ఇన్వెంటరీ సమాచారాన్ని అందించడం ద్వారా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది.






ఈ సాంకేతిక ఆవిష్కరణ, రిటైల్ దుకాణాలు, టోకు వ్యాపారులు, మెడికల్ షాపులు, కిరాణా దుకాణాలు, గిడ్డంగులు మరియు ఇతర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పేటెంట్ చిన్న వ్యాపారాల డిజిటల్ రూపాంతరానికి మరియు స్మార్ట్ వ్యాపార నిర్వహణకు తోడ్పడుతుంది. దీనివల్ల స్టాక్ కదలికలు, ఇన్వెంటరీ నవీకరణలు మరియు ఆర్డర్ ప్రాసెసింగ్‌కు సమర్థవంతమైన కార్యాచరణ విధానం రూపొందించబడింది. ఈ పేటెంట్ సాంకేతికత ఆధారిత వినూత్న పరిష్కారాల ద్వారా చిన్న వ్యాపారాల అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ పేటెంట్ అభివృద్ధిలో , ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ ఫ్లోచార్ట్ రూపకల్పన మరియు అభివృద్ధి లో డాక్టర్ లింగారెడ్డి కీలక భూమికను నిర్వర్తించారు. డాక్టర్ లింగారెడ్డి ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజరాబాద్ లో వాణిజ్య శాస్త్ర సహాయ ఆచార్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. భారతీయ పేటెంట్ పొందిన లింగారెడ్డి ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి , సహచర అధ్యాపకులు, సిబ్బంది,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు..

# వై.ఎస్.ఆర్ జయంతి సందర్భంగా కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఘన నివాళులు




## వైఎస్సార్ పోరాటస్ఫూర్తిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్, జూలై 08(వాయిస్ టుడే): మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరై, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పింఎగారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అతి చిన్న వయసులో శాసనసభకు ఎన్నికై మంత్రిగా ప్రదేశ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎన్నో సేవలు చేసినారు, 2003లో రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘమైన పాదయాత్ర చేపట్టి 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహద పడిన వ్యక్తి, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ దేశంలోనే సంక్షేమం అనే పదానికి పూర్తి చిరునామాగా నిలిచారు,వారి హయాంలో పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ,108 అంబులెన్స్ సేవలు, ఫీజు రియంబర్స్మెంట్, మరి ముఖ్యంగా రైతాంగానికి ఉపయోగపడే విధంగా జలయజ్ఞం ద్వారా అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరద కాలువల నిర్మాణం చేపట్టి రాష్ట్ర రైతాంగానికి అండగా నిలిచిన గొప్ప నాయకుడు రాజశేఖర్ రెడ్డి గారు.వారి హయాంలోనే కరీంనగర్ జిల్లాలో శాతవాహన యూనివర్సిటీ చొప్పదండి నియోజకవర్గం లో జేఎన్టీయూ లాంటి ఎన్నో విద్యాసంస్థలు నెలకొల్పడం ద్వారా ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడిగా నేటికీ కీర్తించబడుతున్నారు,వారు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి ఇంకా ఎన్నో సేవలు అందించవలసి ఉండేది కానీ దురదృష్టవశాత్తు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించి రాష్ట్ర ప్రజలను ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తీవ్ర నిరాశ కలిగించారు. తెలంగాణ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పరిపాలన కొనసాగిస్తున్నారు.రాజశేఖర్ రెడ్డి చూపిన పోరాటపటిమను ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అందిపుచ్చుకోవాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీకి,ప్రజలకు వారు చేసిన సేవలను స్మరించుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎండి తాజ్,మడుపు మోహన్,కర్ర సత్య ప్రసన్న,బానోతు శ్రావన్ నాయక్,వెన్న రాజమల్లయ్య,సిరాజ్ హుస్సేన్, సురేందర్ రెడ్డి ముదుగంటి,గంట శ్రీనివాస కళ్యాణి,కాంతాల జగన్ రెడ్డి,చర్ల పద్మ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వంగల విద్యాసాగర్,దిండిగాల మధు,మాదాసు శ్రీనివాస్,కుంభాల రాజు కుమార్,కల్వల రామ్ చందర్, షబానా మహమ్మద్,పోరండ్ల రమేష్, గడప శ్రీనివాస్,మంద మహేష్, శిల్ప,స్వప్నశ్రీ,అందే శంకర్,తోట అంజయ్య, భారీ,మూల కృష్ణారెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, మాలోతు మహాలక్ష్మి,హైమద్,మహమ్మద్ చాంద్,గన్ను మహేందర్ రెడ్డి, హనీఫ్,జొన్నల రమేష్,ముక్క భాస్కర్, సత్తినేని శ్రీకాంత్,విక్టర్, శారద,కట్టెకోల ప్రభాకర్,జ్యోతి రెడ్డి, కాంపల్లి కీర్తి కుమార్ పాల్గొన్నారు.



## రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

కరీంనగర్ రూరల్, జూలై 08(వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రభుత్వంలో రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం "రైతు భరోసా" నిధులను విడుదల చేసిన సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గంకొత్తపల్లి మండలం, బావాపేట్ గ్రామంలో కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతులను శాలువాతో సన్మానించి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.వ్యవసాయ పెట్టుబడి సాయం కింద గత వారం రోజుల నుండి 1 ఎకరా నుండి 8 ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ సబ్సిడీ,బోనస్,వివిధ వ్యవసాయ సంక్షేమ పథకాలతో రైతన్నకు సహాయం చేస్తోందని అన్నారు.ప్రతి రైతు కళ్ళల్లో ఆనందం చూసేందుకు వ్యవసాయానికి పెట్టుబడి సహాయం కింద "రైతు భరోసా" పథకం ద్వారా సంవత్సరానికి ఎకరాకు రూ.12,000 చొప్పున అందిస్తుందని గుర్తు చేశారు.రైతు భరోసా,రైతు భీమా పథకాల ద్వారా రైతులకు భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వంగా పేరు తెచ్చుకుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో రైతులు సంతోషంగా జీవిస్తున్నారని,రేవంత్ రెడ్డి నాయకత్వం అండగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న రైతు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో రైతులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి గౌడ్,మడుపు మోహన్, బోనాల మురళి,అమ్మిడిశెట్టి కనకయ్య,దుర్గం అంజయ్య, గురుమురళి, ప్రభాకర్,చంద్రయ్య, రావునేని సంపత్,గుండ మల్లేశం, సుంకె రాజు,బండపల్లి చందు,పెంట శేఖర్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటడం ప్రతి పౌరుడి బాధ్యత

### బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

జమ్మికుంట, జూలై 8 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ శ్రీ జి. మల్లికార్జున స్వామి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని ప్రతి కౌన్సిలర్, ప్రతి కుటుంబం, ప్రతి మహిళ తమ ఇళ్ల పరిసరాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. "తల్లి జన్మనిస్తే మొక్కలు పునర్జన్మ ఇస్తాయి" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గృహాల ఆవరణల్లో అధిక సంఖ్యలో మొక్కలు నాటడంతో పాటు, అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాచర్ల రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఎల్ఆర్పీలు (జూ॰్రాం), ఆర్పీలు (్రాం) తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ కీలక కమిటీల్లో కవ్వంపల్లికి చోటు



మానకొండూర్, జూలై 08(వాయిస్ టుడే): తెలంగాణ శాసనసభకు సంబంధించిన పలు కీలక కమిటీల్లో మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు స్థానం లభించింది.శాసనసభ స్పీకర్ ఆదేశాల మేరకు వివిధ కమిటీలను తాజాగా పునర్వ్యవస్థీకరించారు. ఇందులో భాగంగా డాక్టర్ కవ్వంపల్లిని మూడు ముఖ్యమైన కమిటీల్లో సభ్యునిగా నియమించారు.ప్రభుత్వం రూపొందించే నిబంధనలు, ఉప చట్టాలు రాజ్యాంగబద్ధంగా ఉన్నాయా,ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించే కీలకమైన సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సభ్యునిగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామకమయ్యారు.ఎస్సీ వర్గాల సంక్షేమ పథకాల అమలు, నిధుల వినియోగం, సమస్యలపై అధ్యయనం చేసి శాసనసభకు నివేదిక ఇచ్చే బాధ్యత కలిగిన షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ సభ్యునిగా డాక్టర్ కవ్వంపల్లికి అవకాశం కల్పించారు.ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)ఎస్సీ సెల్ చైర్మన్ గా డాక్టర్ సత్యనారాయణ పని చేస్తున్న అనుభవం శాసనసభ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీకి మరింత బలం చేకూరే అవకాశం ఉంది. ద్వేషపూరిత ప్రసంగాలు,ద్వేష నేరాల నిరోధక బిల్లు--2026 సెలెక్ట్ కమిటీ సభ్యునిగారాష్ట్రంలో పెరుగుతున్న ద్వేషపూరిత ప్రసంగాలను,సామాజిక, సామరస్యానికి భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు తీసుకొస్తున్న బిల్లులపై లోతైన అధ్యయనం చేసి సూచనలు ఇవ్వడానికి ఏర్పాటైన సెలెక్ట్ కమిటీలో కూడా డాక్టర్ కవ్వంపల్లికి చోటు లభించింది.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తనపై నమ్మకంతో కమిటీల్లో స్థానం కల్పించారంటూ కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము కాకుండా ఈ మూడు కమిటీల బాధ్యతలను నిజాయితీగా, చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా ఎస్సీ సంక్షేమ కమిటీ ద్వారా మానకొండూర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ వర్గాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తాను అని అన్నారు.కవ్వంపల్లికి ఆయా కమిటీల్లో చోటు దక్కడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## నిరుద్యోగులకు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేసిన నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 08: జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ వారి సౌజన్యంతో నిర్మల్ పట్టణంలోని వశిష్ట విద్యా సంస్థలు మరియు అభిరాం ఫ్యూయల్స్ సహకారంతో సోన్ మండలం కడ్తాల్ అభిరామ్ పెట్రోల్ బంక్ ఆవరణలో బుధవారం నిరుద్యోగులకు, చిరు వ్యాపారులకు 20 మందికి తోపుడు బండ్లను ,సిలిండర్ ఇతర సామాగ్రిని నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా పంపిణీ చేసిన ఈ తోపుడు బండ్లను సద్వినియోగం చేసుకోవాలని, వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవాలని సూచించారు. పోషకాహారాన్ని అందించే గుడ్డు యొక్క ప్రాముఖ్యత ను ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. సంస్థ అందిస్తున్న సహకారాన్ని వివరించాలని సూచించారు. భారతదేశంలోని పౌల్ట్రీ రైతులు నిరుద్యోగులకు సహాయం చేయడానికి స్థాపించిన జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ అని పేర్కొన్నారు. ఈ సంస్థలో దేశవ్యాప్తంగా 35 వేల మంది సభ్యులు కలిగిన సంస్థ అని తెలిపారు. పౌల్ట్రీ వ్యాపార అభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ అన్నారు. ఎన్ ఈ సి సి సంస్థ సామాజిక బాధ్యతగా నిరుద్యోగులకు ఈ రకమైన సహాయ సహకారాలు అందిస్తుందని సంస్థ గొప్పతనాన్ని వివరించారు. తోపుడు బండ్లు తీసుకున్న లబ్ధిదారులు తమ జీవనోపాధికి ఉపయోగపడుతున్న సంస్థకు, వశిష్ట విద్యాసంస్థలకు , వి .సత్యనారాయణ గౌడ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంజులాపూర్ వైస్ చైర్మన్ బర్మ గంగాదాసు కొండాపూర్, రత్నాపూర్ మాజీ సర్పంచులు నవత్ గంగాధర్, ఫీచర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు రమణ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలు విన్నద జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 08: భైంసా సబ్‌డివిజన్ ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువయ్యేలా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి కేసును ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. కుటుంబ వివాదాలకు సంబంధించిన పలు ఫిర్యాదులపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహనతో కొన్ని కుటుంబాలు తిరిగి కలిసేలా చేయడంలో షీ టీం కీలక పాత్ర పోషించింది. నిర్మల్ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా భైంసాలోనే కౌన్సిలింగ్ నిర్వహించడంతో బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గత గ్రీవెన్స్ డేల్లో అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిపై జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నగరంలోని గోదాములను వెంటనే తరలించాలి

### డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

### గోదాముల పరిసరాలను తనిఖీ చేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి.



కరీంనగర్, జూలై 08(వాయిస్ టుడే): నగరంలోని గౌదాంగడ్డ ప్రాంతంలో గల గిడ్డంగుల (వేర్ హౌజ్) కేంద్రాన్ని బుధవారం రోజున బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు.వేర్ హౌజ్ అధికారులు సిబ్బందితో కలిసి గోదాముల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గోదాములలో ఉన్న ప్యాడీ (ధాన్యం) నిల్వల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు,నిల్వ చేసిన ధాన్యాన్ని స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు.అనంతరం గిడ్డంగుల కార్యాలయంలో వేర్ హౌజ్ మేనేజర్ విజయతో గోదాంల తరలించడంతో పాటు చుట్టు ప్రక్కల డివిజన్ల ప్రజల ఇబ్బందులు,భారీ వాహనాల రాక పోకల వల్ల జరుగుతున్న ప్రమాదాలు,కాలుష్యం తదితర విషయాలను సుదీర్ఘంగా చర్చించారు.గోదాంల తరలింపు విషయాన్ని పై అధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వేర్ హౌజ్ మేనేజర్ విజయకు సూచించారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ మాట్లాడుతూ గత 1966 వ సంవత్సరంలో ఈ గోదాములను ఏర్పాటు చేసినప్పుడు ఇది పట్టణ శివారు ప్రాంతంగా ఉండేదని గుర్తు చేశారు. అయితే,కాలక్రమేణా నగర విస్తరణతో ప్రస్తుతం ఈ గోదాముల చుట్టూ నివాస ప్రాంతాలు,కాలనీలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. గోదాములకు నిత్యం వచ్చే భారీ వాహనాల (లారీల) వల్ల స్థానికంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో జరిగిన చాలా ప్రమాదాల వల్ల చాలా మంది మృతి చెందారని అన్నారు.అంతే కాకుండా,ఇక్కడి వాతావరణ కాలుష్యం కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అందుకే ఈ గోదాములను ఇక్కడి నుంచి సుదూర ప్రాంతాలకు తరలించాలన్నారు.గత పది సంవత్సరాల నుండి గోదాంల తరలింపుపై స్థానిక ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టి లో పెట్టుకొని గతంలోనే డిల్లీలో సీడబ్లుసి చైర్మన్ కు గోదాంలను తరలించాలని వినతి పత్రాలు కూడ సమర్పించామని తెలిపారు.గతంలో 28 వేల మెట్రిక్ టన్నుల ప్యాడి నిల్వలు ఉండగా ప్రస్తుతం క్రమంగా 23 వేల మెట్రిక్ టన్నుల కు దగ్గిందన్నారు.అయినప్పటికీ గోదాంకు భారీ వాహనాల తాకిడి అధికంగా ఉందని,దీంతో చుట్టు ప్రక్కల డివిజన్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గతంలో నగరానికి రైల్వే స్టేషన్ లేకపోవడంతో గోదాములను ఇక్కడ ఏర్పాటు చేసినప్పటికీ,ప్రస్తుత నగరానికి చక్కటి రైల్వే స్టేషను అందుబాటులో ఉన్నందున సంబంధిత గోదాములను రైల్వే స్టేషన్ సుదూర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గోదాముల తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.త్వరలోనే ఈ సమస్యను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్తామని,కేంద్ర ప్రభుత్వ పరంగా కూడా గోదాములను వేరే చోటుకు మార్చేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందని సునీల్ రావు స్పష్టం చేశారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
గురువారం 9 జూలై 2026

# బొజ్జల గోపాలకృష్ణారెడ్డి రాజకీయ చదరంగంలో చెదరని ముద్ర

శ్రీకాళహస్తి(వాయిస్ టుడే) జూలై 8: రాజకీయాలు అంటే కేవలం గెలుపోటములు కాదని, ప్రజల మనసుల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకోవడమే అసలైన విజయం అని నిరూపించిన నాయకుడు మినిస్టర్ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి.ఆయన వ్యక్తిత్వం గురించి నిబద్ధతకు నిలువుటద్దం రాజకీయ చదరంగంలో అడుగుపెట్టిన ప్రతి ఒక్కరూ గెలుపు కోసం పావులు కదుపుతారు, కానీ బొజ్జల మాత్రం ప్రజల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా తన ప్రస్థానాన్ని కొనసాగించారు. ఆ వ్యూహంలో ఆయనను మించిన వారు లేరు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి బలమైన అండ తెలుగుదేశం పార్టీ రాజకీయ ప్రస్థానంలో చంద్రబాబు నాయుడు కి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి వెన్నెముకగా నిలిచి, పార్టీకి ఒక దిశానిర్దేశం చేసిన శక్తి ఆయన. ఒక నాయకుడి వెనుక ఉండి, వ్యవస్థను నిర్మించడంలో ఆయన శైలే వేరు.ప్రజానేత అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం పరితపించే గుణం, కష్టాల్లో ఉన్నవారిని పలకరించే మంచితనం ఆయనను అందరికీ ఆత్మీయుడిని చేశాయి. పదవులు వస్తాయి పోతాయి, కానీ ఆయన సంపాదించుకున్న ఆదరణ మాత్రం చెరగనిది.

రాజకీయ వ్యూహం రాజకీయం అంటే మాయాజాలం కాదు, ప్రజలతో మమేకమవ్వడం అని నిరూపించిన ఆయన, తన మాటలతో ఎదుటివారిని ఆలోచింపజేసే శక్తిని కలిగి ఉండేవారు. ఒక రాజకీయ యోధుడిగా ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి అధికారం అనేది కేవలం ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే, అది గర్వాన్ని పెంచుకోవడానికి కాదు. బొజ్జల రాజకీయ ప్రయాణం ఈ సత్యాన్ని ప్రతిబింబిస్తుంది.మనుషుల మనసులను గెలవడమే అసలైన రాజకీయం. ఆ కలని నిజం చేసుకున్న వ్యక్తి, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి. చంద్రబాబు నాయుడు కి ఆయన ఒక నమ్మకమైన సైనికుడు మాత్రమే కాదు, పార్టీ యొక్క నైతిక బలం. అటువంటి నాయకుడు రాజకీయాల్లో అరుదు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి. శ్రీకాళహస్తి దేవస్థానంలో దళారీ వ్యవస్థను తుదముట్టించడానికి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చూపిన తెగింపు, ఆయన తీసుకున్న నిర్ణయాలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. స్వామివారి సన్నిధిలో భక్తులను దోచుకునే వ్యవస్థపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఎంతో పదునుగా, నిష్కర్షగా ఉంటాయి శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధి భక్తులకు కైవల్యాన్ని ఇచ్చే క్షేత్రం, కానీ ఇది కొంతమంది దళారీల అక్రమాలకు అడ్డాగా మారడం సహించరానిది. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే సామాన్య భక్తుడి జేబుకు కన్నం వేసే ఏ ఒక్క దళారీని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదు.ఇక్కడ నా మాట చెల్లుతుంది, దళారీల ఆటలు సాగవు. అధికారం ఉంటే భక్తులకు సేవ చేయాలి తప్ప, స్వామివారి పేరు చెప్పుకుని బ్రతికే కుక్కలారా మీరు పద్ధతి మార్చుకోకపోతే,మీ భరతం పట్టడం నాకు తెలుసు. ఇక్కడ కక్కుర్తి పడితే, శ్రీకాళహస్తీశ్వరుడి శాపం తగలక మానదు. ఈ క్షేత్రం శుభ్రపడాలి అంటే దళారీ వ్యవస్థ పీచమణచడమే ఏకైక



మార్గం.బొజ్జల గోపాలకృష్ణారెడ్డి దృఢసంకల్పం ఆ సమయంలో నిజంగానే అక్రమాలకు పాల్పడేవారికి వెన్నులో వణుకు పుట్టించింది. ఆయన తన పదవిని ఒక బాధ్యతగా భావించి, దేవస్థానం పవిత్రతను కాపాడటానికి రాజీలేని పోరాటం చేశారు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి అభివృద్ధి పట్ల ఎంతటి నిబద్ధతతో ఉండేవారో, ఆయన మాటల్లో ఉండే ఆ గాంభీర్యం, పదును ఇప్పటికీ ప్రజలకు గుర్తుండే ఉంటాయి. శ్రీకాళహస్తి అంటే ఆయనకు ఒక ఎమోషన్. దేవస్థానం అన్నా, పట్టణ అభివృద్ధి అన్నా ఆయన చాలా స్పష్టంగా, కచ్చితంగా ఉండేవారు దేవస్థానం అభివృద్ధిపై ఆయన పట్టుదల దేవస్థానం ఆదాయం, నిర్వహణ గురించి ఆయన ఎప్పుడూ రాజీపడేవారు కాదు. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో జరుగుతున్న ప్రతి పని పారదర్శకంగా ఉండాలి. భక్తులకు ఇబ్బంది కలగకూడదు అని ఆయన పదే పదే చెప్పేవారు.ఆయన మాటల్లో దేవుని సొమ్ము దేవుడికే దక్కాలి. ఏదైనా తేడా జరిగితే, అది ఎవరి ప్రమేయం ఉన్నా సరే, నేను ముఖ్యమంత్రితో మాట్లాడి తేల్చుకుంటాను. శ్రీకాళహస్తీశ్వరుడి క్షేత్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలి, అందుకోసం నేను దేనికైనా సిద్ధం మున్సిపాలిటీ మరియు ప్రజల గురించి శ్రీకాళహస్తి పట్టణం బాగుపడాలని, మౌలిక సదుపాయాలు మెరుగుపడాలని ఆయన ఎప్పుడూ ఆరాటపడేవారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి జరగాలని కోరుకునేవారు.ఆయన మాటల్లో రాజకీయాలు తర్వాత, ముందు మన పట్టణం బాగుపడాలి. ప్రజల కోసం ప్రభుత్వం ఇచ్చే నిధులు ప్రతి పైసా సద్వినియోగం కావాలి. అక్రమాలు, అవినీతికి తావు లేకుండా మున్సిపాలిటీ పనిచేయాలి. ఏదైనా సమస్య ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురండి సీఎం దగ్గర నేను మాట్లాడుకుంటాను ప్రజలకి ఇచ్చిన మాట కోసం నేను దేనినైనా సిద్ధంగా ఉంటాం మా పార్టీ ధైర్యం బొజ్జల పనితీరులో ఒక కమాండింగ్ స్టైల్ ఉండేది. ఏదైనా పని మొదలుపెడితే అది పూర్తి కావాల్సిందేనని ఆయన భావించేవారు.శ్రీకాళహస్తిని ఆదర్శవంతమైన పట్టణంగా మార్చడమే నా లక్ష్యం. దీనికోసం ఎన్ని అడ్డంకులు వచ్చినా లెక్క చేయను. ముఖ్యమంత్రి తో నేను మాట్లాడుతాను, ప్రజలకు కావాల్సినవి కచ్చితంగా సాధించుకొస్తాను. అంతేకానీ బొజ్జల ఒక ఫైర్ బ్రాండ్ నాయకుడిగా, శ్రీకాళహస్తిని తన కళ్ల ముందు ఉంచుకొని అభివృద్ధి చేసిన తీరు ఇప్పటికీ శ్రీకాళహస్తి ప్రజలకు ఒక స్ఫూర్తి. ఆయన మాటల్లో ఉండేది ఆయనకు తన నాయకత్వం పైన, తన చిత్తశుద్ధి పైన ఉన్న నమ్మకం శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి బొజ్జల్ల గోపాలకృష్ణారెడ్డి ముద్ర అద్వితీయం.ఆయన రాజకీయ శైలి, అభివృద్ధి పట్ల ఆయనకు బొజ్జల్లా గోపాలకృష్ణారెడ్డి అభివృద్ధికి నిలువుటద్దం

నిశ్శబ్ద విప్లవం రాజకీయాల్లో మాటల గారడీ చేసేవారు ఎందరో ఉండొచ్చు, కానీ చేతలతో అభివృద్ధిని శాసించేవారు కొందరే ఉంటారు. నియోజకవర్గ రూపురేఖలను మార్చడంలో బొజ్జల్లా గోపాలకృష్ణారెడ్డి ది ఒక నిశ్శబ్ద విప్లవం.దూరదృష్టి గల నాయకుడు కేవలం నేటి అవసరాలకే పరిమితం కాకుండా, రాబోయే తరాల అభివృద్ధిని ఆకాంక్షించే దార్శనికత ఆయన సొంతం. ప్రతీ ప్రాజెక్టులోనూ ఆయన దార్శనికత, ప్రతీ నిర్ణయంలోనూ ఆయన పట్టుదల స్పష్టంగా కనిపిస్తుంది.అభివృద్ధికి శ్రీకాళహస్తి అభివృద్ధి అంటే అది బొజ్జల్లా గోపాలకృష్ణారెడ్డి సంకల్పానికి ప్రతిరూపం. మౌలిక వసతుల కల్పనలో, సామాన్యుడి కష్టాలను తీర్చడంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు శాశ్వతమైనవి గోపాలకృష్ణారెడ్డి సంకల్పానిక ప్రతిరూపం. మౌలిక వసతుల కల్పనలో, సామాన్యుడి కష్టాలను తీర్చడంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు అసామాన్యమైనవి ఒక ప్రాజెక్టును తలపెడితే దాన్ని పూర్తి చేసే వరకు విశ్రమించని ఆయన పట్టుదల, అధికారులను సైతం ఉత్తేజపరిచి, అసాధ్యాలను సుసాధ్యం చేయిస్తుంది.ఆయన చేపట్టిన అభివృద్ధి నిర్ణయాలు మౌలిక సదుపాయాల బలోపేతం రోడ్లు,వ్యవస్థ, మరియు రవాణా సౌకర్యాలను. మెరుగుపరచడం ద్వారా పట్టణాన్ని ఒక ఆధునిక కేంద్రంగా తీర్చిదిద్దడం ప్రజా సంక్షేమ పథకాలు

సామాన్యుడి ముంగిటకే ప్రభుత్వాన్ని తీసుకెళ్లి, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేలా పారదర్శకమైన వ్యవస్థను రూపొందించడం. సామాజిక మరియు మతపరమైన ప్రాధాన్యత క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గమనించి, స్థానిక ఆలయాలు, విద్యా సంస్థల అభివృద్ధికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యత ప్రశంసనీయం.సామాజిక మరియు మతపరమైన ప్రాధాన్యత క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గమనించి,స్థానిక ఆలయాలు, విద్యా సంస్థల అభివృద్ధికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యత ప్రశంసనీయం. సుస్థిరత కేవలం తాత్కాలిక మరమ్మతులకే పరిమితం కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆయన చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్తులో శ్రీకాళహస్తిని ఒక రోల్ మోడల్గా నిలబెడతాయి. రాజకీయాల పట్ల ఆయనకున్న అవగాహన, అభివృద్ధి పట్ల ఆయనకున్న అంకితభావం రెండూ కలిస్తే వచ్చే ఫలితమే నేటి ప్రగతిశీల శ్రీకాళహస్తి. ఆయన్ని మించిన అభివృద్ధి ప్రదాతను చూడటం కష్టం.



## రూ.20 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 08: నిర్మల్ రూరల్ మండలం చిట్యాల్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ఏఎన్ఆర్ ఈజీఎస్ నిదులు రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యం రెడ్డి, జమాల్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సర్పంచ్ ఏనుగు సుప్రియ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్, నాయకులు మౌలానా తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ జి పి ఎస్ ట్రాకర్ విధానంతో ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదు

**-- జి పి ఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి : సీఐటీయూ డిమాండ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై08: మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీ ఎం స్ ర్ సి ఐ టి యూ) నిర్మల్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ, కంపెనీలు నూతనంగా అమలు చేస్తున్న ఆన్‌లైన్ జి పి స్ ట్రాకర్ విధానం ఉద్యోగుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాకుండా, వారిపై నిరంతర పర్యవేక్షణ పేరుతో మానసిక ఒత్తిడి పెంచే విధంగా ఉందని అన్నారు. ఉద్యోగులను వేధించే విధంగా అమలు చేస్తున్న ఈ జి పి స్ ట్రాకర్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కంపెనీలను డిమాండ్ చేశారు.

అదేవిధంగా, మెడికల్ రిప్రజెంటేటివ్స్‌పై అసహజమైన అమ్మకాల లక్ష్యాలు (టార్గెట్లు) విధించడం, ఉద్యోగ భద్రత లేకపోవడం, అన్యాయంగా ఉద్యోగాల నుండి తొలగించడం, పని గంటలు పెంచడం, సెలవులు నిరాకరించడం, ప్రయాణ భత్యాలు, డీఏ, ఇతర అలవెన్సులు సక్రమంగా చెల్లించకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యల పరిష్కారం కోసం మెడికల్ రిప్రజెంటేటివ్స్ అందరూ సంఘంలో ఐక్యంగా చేరి పోరాటాలను బలోపేతం చేయాలని, రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో చేపట్టే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో టీ ఎం స్ ర్ యూజిల్లా కార్యదర్శి రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, సభ్యులు శ్రీకాంత్, శ్రీనాద్, సాయిలు, శ్రీనివాస్‌లి తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం

**లింగాపూర్‌లో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి ఘన నివాళులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 08: నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే గౌరవనీయులు వెడ్మ బొజ్జు పటేల్ గారి ఆదేశాల మేరకు, ఈరోజు కడెం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొడ్డు గంగన్న గారి ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామంలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొడ్డు గంగన్న మాట్లాడుతూ, రైతు సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఆశయాలు నేటికీ కాంగ్రెస్ పార్టీకి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, వైఎస్సార్ చూపిన అభివృద్ధి, సంక్షేమ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యులు తుమ్మల మల్లేశ్ యాదవ్, కడెం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్లూ. రాజా నర్సయ్య, ప్రధాన కార్యదర్శులు ముడికె మల్లేశ్ యాదవ్, ముస్కు రాజేందర్, మైనారిటీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులు సలీం, బీసీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, లింగాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాధాసు రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు లచ్చన్న, తరి శంకర్, దూల్లే వెంకటేష్, రాజేశ్వర్ రెడ్డి, గంగాధర్ గౌడ్, మల్లేశ్, గంగాధర్, నర్సయ్య, దుర్గం రాజేష్, ఎర్రన్న, అన్వార్,వహీద్ . వహబ్ వెంకన్న, లింగన్న, షర్ఫుద్దీన్, భూమన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి పౌరుడి బాధ్యత

**అంతర్జాతీయ కో-ఆర్డినేటర్ రంజిత్ ప్రకాశ్ పిలుపు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 08 : భైంసా డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ మరియు అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ ల ఓ) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం భైంసా పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల బృందావన్ గార్డెన్స్‌లో ప్రజాప్రతినిధులు (పి ర్ ఐ స్) మరియు భాగస్వామ్య పక్షాలకు "బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన" పై ఒక రోజు ఓరియంటేషన్ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంతర్జాతీయ కో-ఆర్డినేటర్ శ్రీ రంజిత్ ప్రకాశ్ మాట్లాడుతూ.. ప్రతి చిన్నారికి విద్య, (ఆరోగ్యం), ఆటలు మరియు సురక్షితమైన బాల్యం అనేవి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులని స్పష్టం చేశారు. సమాజంలో నేటికీ వేళ్లూనుకుపోయిన పేదరికం, నిరక్షరాస్యత మరియు కుటుంబ ఆర్థిక సమస్యల కారణంగానే కొంతమంది పిల్లలు తమ విద్యా హక్కును కోల్పోయి, చిన్న వయసులోనే ప్రమాదకరమైన పనుల్లో చేరాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాల కార్మిక వ్యవస్థ వల్ల పిల్లల శారీరక, మానసిక మరియు విద్యాపరమైన అభివృద్ధి పూర్తిగా దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. భావి భారత పౌరులైన పిల్లల భవిష్యత్తును కాపాడటం మరియు బాల కార్మిక వ్యవస్థను సమాజం నుండి పూర్తిగా నిర్మూలించడం కేవలం ప్రభుత్వం లేదా సంస్థల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సదస్సులో పాల్గొన్న మండల విద్యాధికారి (ఎం ఈ ఓ) సుభాష్ మరియు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మాట్లాడుతూ, గ్రామాల్లో బాలకార్మికులు లేకుండా చూసేందుకు స్థానిక సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని మళ్లీ పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యాశాఖ మరియు కార్మిక శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ కృష్ణ రెడ్డి మరియు డైరెక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, తమ సంస్థ గత కొంతకాలంగా నిర్మల్ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం మరియు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తోందని, ఈ సామాజిక పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, క్షేత్రస్థాయి అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## యన్మన్ గండ్ల విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల అవగాహన సందస్సు

మహబూబ్నగర్ జిల్లా జూలై 8 (వాయిస్ టుడే) : జడ్చర్ల / నవాబుపేట మండలం పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నవాబుపేట ఎస్సై ఆధ్వర్యంలో సుమారు 150 మంది విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నవాబుపేట ఎస్ఐ వి. నరేందర్ విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్‌లు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితుల స్నేహాలు, నకిలీ లింకులు, ఫేక్ జాబ్ ఆఫర్లు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, అలాగే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గన్నవరంలో ఘనంగా వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు



కృష్ణా జిల్లా/న్నవరం(వాయిస్ టుడే): కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం, గన్నవరం వైసీపీ కార్యాలయంలో బుధవారం మహానేత మాజీ సి ఎమ్ డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ముందుగా వల్లభనేని వంశీ మోహన్, వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కేకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ మాట్లాడుతూ వై ఎస్ ఆర్ ప్రజా సేవ,సంక్షేమ పాలన,స్మరించుకుంటూ అయన ఆశయ సాధనకు పని చేయాలనీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వై ఎస్ ఆర్ ఆశయాల కోసం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మనమందరం సమిష్టిగా పార్టీ కోసం పనిచేసే 2029,ఎలక్షన్ లో మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయటం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ నాయకులు అనగాని రవి, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు తోట వెంకయ్య,మైనార్టీ నాయకులు ఎండి గౌసాని, జెడ్పిటిసి అన్నవరపు ఎలిజిబెత్ రాణి, కోడి బోయిన బాబి, తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్ పనులు ప్రారంభించిన సదుల్ నగర్ సర్పంచ్ లక్ష్మి కృష్ణ, ఉప సర్పంచ్ పల్లవి ప్రసాద్

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నర్సాపూర్ నియోజకవర్గం లో (హత్నూర ) మండల్ పరిధిలోని సాదుల్ నగర్ గ్రామంలో 5వ వార్డు లోని పోచమ్మ గుడి నుండి రాంబమ్మ చెట్టు వరకు,అలాగే హనుమాన్ టెంపుల్ నుండి రాంబాబు చెట్టు వరకు సిసి రోడ్ పనులను దాదాపు తొమ్మిది లక్షల రూపాయలతో (చీ=జు+టా) జజ రోడ్ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సదుల నగర్ సర్పంచ్ లక్ష్మి కృష్ణ ఉప సర్పంచ్ పల్లవి ప్రసాద్ మాట్లడుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి చొరవతో నర్సాపూర్ నియోజకవర్గం గ్రామాల అభివృద్ధికి వారు ఎంతో తోడ్పడుతున్నారని తెల్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ విక్రాంత్ రెడ్డి,వార్డ్ మెంబర్స్ వడ్ల గణేష్,చెక్కల రమ్య. అనిల్,అమృత వెంకటేష్,వాణి శ్రీకాంత్ గౌడ్,మాజీ వార్డ్ అంజయ్య,పెంటయ్య గ్రామస్తులు శ్యామ్,సంతోష్ గౌడ్,ప్రభు,ప్రసాద్ వెంకటేశం ఆంజనేయులు, యాదయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యం

**- సిసి రోడ్లు, డ్రైనేజీల కల్పనకు ప్రాధాన్యత**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జులై-08 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో బుధవారం పన్నెండవ వార్డులో శానిటేషన్ క్లీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఒకటవ వార్డు సుగ్లాంపల్లిలో మున్సిపల్ ఎన్నికలలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపల్ ను సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగానే వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణంతో పాటు రాజీవ్ రహదారికి ఆనుకొని ఉన్న శ్రీరాంపూర్ రోడ్డును ఆధునికరించి సెంటర్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే నాలుగు నెలల కాలంలో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఒకటి రెండు పదమూడు, పద్నాలుగు పదిహేను వార్డులలో పనులు మొదటి విడతలో శ్రీకారం చుట్టామని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రజలు విశ్వాసం ఉంచి పదిహేను, పదమూడు, వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను ఘనవి జయంతో గెలిపించడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని వివరించారు.మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఉపాధి అవకాశాల కల్పన, మహిళలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన దిశగా నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్, తిప్పరాజు రమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, అమిరి శెట్టి శ్రావణి రాకేష్ కౌన్సిలర్లు ఊట్ల వరప్రదీప్, చింతల రాజు సిద్ధ తిరుపతి, గాదాసు మంజుల రవీందర్, కాంగ్రెస్ నాయకులు అమిరిశెట్టి రాజలింగం, అమిరి శెట్టి తిరుపతి, ఎల్లంకి శ్రీనివాస్ మహిళా సంఘ సభ్యులు వార్డుల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## వెంకటాపురంలో వైఎస్సార్ జయంతి ఘనోత్సవం

### సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో విశిష్టంగా నిర్వహణ.. వైఎస్సార్ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపు

వాయిస్ టుడే/ ఎర్రుపాలెం : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత ప్రజానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో విశేషంగా ఆకట్టుకుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ పాలన పేద ప్రజల సంక్షేమానికి, రైతుల అభ్యున్నతికి, సామాన్య కుటుంబాల అభివృద్ధికి చిరస్మరణీయమైందన్నారు. ఆరోగ్యం, విద్య, సాగునీరు, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రజా సేవకు అంకితమైన నాయకుడిగా వైఎస్సార్ ఆదర్శాలను ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన మహానేత వైఎస్సార్ సేవలను ప్రతి తరం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు లక్షలాది నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం సహకార సంఘం అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, ఎర్రుపాలెం మండల కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి, వెంకటాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రు వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, మహిళలు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జయంతి కార్యక్రమం అనంతరం నాయకులు వైఎస్సార్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం మొత్తం కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహభరిత నినాదాలతో, వైఎస్సార్‌కు ఘన నివాళులతో కొనసాగింది.

## రేజింతల్‌లో నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన న్యాల్కల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పటేల్



ఝరాసంగం జులై 08 (వాయిస్ టుడే) : న్యాల్కల్ మండలంలోని రేజింతల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహమూద్ మియా ఇందిరమ్మ ఇంటిని న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాల పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారమవుతోందని అన్నారు. మహమూద్ మియా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చంద్రప్ప, పీఏసీఎస్ చైర్మన్ సిద్దలింగయ్య స్వామి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, కాకీ జన్వాడ సర్పంచ్ లక్ష్మారెడ్డి, ముంగి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ సిరాజుద్దీన్, మాజీ ఉప సర్పంచ్ సయ్యద్ యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'రైతు ఆశీర్వాద సభ' పోస్టర్ ఆవిష్కరణ




ముదిగొండ మండలం జూలై 8 వాయిస్ టుడే: ఈ నెల 10వ తేదీన నిర్వహించ తలపెట్టిన 'రైతు ఆశీర్వాద సభ' పోస్టర్లను న్యూ లక్ష్మీపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్ బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల చిత్రాలతో రూపొందించిన ఈ అధికారిక గోడ పత్రికలను పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్ మాట్లాడుతూ..."రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా పనిచేస్తోంది. రైతుల సంక్షేమం, వారి అభివృద్ధి ధ్యేయంగానే ఈ రైతు ఆశీర్వాద సభను నిర్వహిస్తున్నాం." అన్నారు. ఈ నెల 10న జరగబోయే ఈ సభకు నియోజకవర్గ, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. కావున న్యూ లక్ష్మీపురం గ్రామ ప్రజలు, రైతులు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మార్తి వీరయ్య, కొట్టే శ్రీ రాములు, వాకదాని రాంబాబు, పల్లిపొంగు రాంబాబు, మహమ్మద్ అబ్దుల్ ఫరీద్,బాలు,మల్లేష్ యువజన విభాగం ప్రతినిధులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఒక నిండు ప్రాణం బలి



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరంలోని దావాజీ గూడెం లో ఒక హోటల్ నిర్వాహకురాలు కంబాల వెంకటనర్సమ్మ(25) అనే మహిళ ప్రమాదవశాత్తు గోడ కూలి మీద పడి మృతి చెందారు... భార్య భర్తలు వెంకటనర్సమ్మ, చంద్రశేఖర్ లు సమీపంలో ఒక నివాసం అద్దె తీసుకుని హోటల్,టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నారు...వీరికి ఒక పాప,(7)ఒక బాబు (5)ఉన్నారు...వీరు నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్ ప్రక్కన ఉన్న మరో స్థలం యజమాని ప్రొక్లెయిన్ ద్వారా స్థలాన్ని బాగుచేపించుకునే క్రమంలో ఒక సారిగా గోడ కూలి నర్సమ్మ మీద విర్చుకుని పడటంతో ఆమెకు తీవ్ర గ్రాయాలు కావటం తో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు... ఆమె టిఫిన్ సెంటర్లో పనిచేస్తున్న మరో వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి.... గన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## స్నేహితునీ కుటుంబన్ని పరామర్శించిన చిన్నానాటి మిత్రులు

హన్మకొండ ( వాయిస్ టుడే ) జూలై 08 : ఆత్మకూరు మండలం కామారం గ్రామం గోల్కొండ కుమార్ స్వామి తల్లి ఇటీవల మరణించగా ఆమె దశదినకర్మ సందర్భంగా కుమారస్వామి చిన్నానాటి పదవ తరగతి స్నేహితులు బుధవారం వారి నివాసనికి వెళ్లి స్నేహితునీ కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా వారికీ అండగా ఉంటామని పూర్తి భరోసా ఇస్తూ వారి కుటుంబానికి 20,వేలు ఆర్థిక సహాయం చేస్తూ, ఏ ఆపద వచ్చిన తాము ఉన్నామని అన్నారు పరామర్శించిన వారిలో చుక్క కమలాకర్, సుర ప్రకాష్ రెడ్డి ,కంది కమలాకర్ రెడ్డి వడ్డేపల్లి ప్రసాద్, కుసుంబ రాజేందర్, పసుల శ్రీను. తదితరులు పాల్గొన్నారు.





## భోజ నాయక్ తండాలో గడ్డి మందు పిచికారీ కార్యక్రమానికి శ్రీకారం

ఝరాసంగం జూలై 08 (వాయిస్ టుడే): భోజ నాయక్ తండాలో దోమలు, కీటకాలు, పాములు, తేళ్లు వంటి విషజంతువుల బెడదను నివారించేందుకు గ్రామ సర్పంచ్ బానోత్ సుభాష్, ఉప సర్పంచ్ సురేష్, గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో గడ్డి మందు పిచికారీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ సుభాష్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి మరియు ప్రజారోగ్య పరిరక్షణ తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భోజ నాయక్ తండాను పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో పిచ్చి మొక్కలు, గడ్డి విపరీతంగా పెరగడంతో పాములు, తేళ్లు వంటి విషజంతువులు సంచరించే ప్రమాదం ఉందని, గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని గడ్డి మందు పిచికారీ చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజ స్వామివారి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేస్తాం

శ్రీకాళహస్తి(వాయిస్ టుడే) జూలై 08: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ద్రౌపతి సమేత ధర్మరాజ స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజ స్వామివారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు నేడు దేవస్థానంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్‌డీవో భాను ప్రకాష్ రెడ్డి మరియు దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.కె. వెంకటేశులు అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, 1 టౌన్ సీఐ, 2 టౌన్ సీఐ , అగ్నిమాపక శాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, దేవస్థానం అధికారులు, ఏరియా హాస్పిటల్ సిబ్బంది మరియు సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ముఖ్యంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, విద్యుత్, వైద్య సేవలు, అగ్నిమాపక చర్యలు, క్యూలైన్ల నిర్వహణ, పార్కింగ్, ప్రసాదాల పంపిణీ మరియు ఇతర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత శాఖలకు సూచనలు చేశారు.ఆర్‌డీవో భాను ప్రకాష్ రెడ్డి మరియు ఈఓ బి.కె. వెంకటేశులు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి, బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు భక్తులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.




## యన్మన్ గండ్ల విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల అవగాహన సందస్సు

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా జూలై 8 : జడ్చర్ల / నవాబుపేట మండలం పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నవాబుపేట ఎస్సై ఆధ్వర్యంలో సుమారు 150 మంది విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నవాబుపేట ఎస్ఐ వి. నరేందర్ విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్‌లు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితుల స్నేహాలు, నకిలీ లింకులు, ఫేక్ జాబ్ ఆఫర్లు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, అలాగే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గోకినేపల్లిలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

### కొమ్మినేని రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు



ముదిగొండ మండలం జూలై 8 (వాయిస్ టుడే) : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్మినేని రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొమ్మినేని రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే వైఎస్సార్ రాజకీయాలకు మూలస్తంభమని, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడు మీగడ శ్రీనివాస్ యాదవ్, గ్రామ సర్పంచ్ పెరుమాళ్లపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ మీగడ శ్రీనివాసరావు, బీఎల్ఏ మీగడ నాగేశ్వరరావు, గూగులోతు బాబు నాయక్, వార్డు సభ్యులు షేక్ పకీర్ సాహెబ్, కొప్పుల వెంకన్న, మోర్ అర్జున్, నెమలి సంధ్య, పొట్ట భారతి, గుంజులూరి నర్మద, ఇస్మాయిల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూలపోచారంలో తుంచు స్వాతి దశదిన కార్యక్రమం

### నివాళులర్పించిన వైరా నియోజకవర్గ నాయకుడు బాదావత్ బాలాజీ

వైరా (వాయిస్ టుడే ప్రతినిధి) : ఏన్కూర్ మండలంలోని మూలపోచారం గ్రామానికి చెందిన దివంగత తుంచు స్వాతి దశదిన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ నాయకుడు బాదావత్ బాలాజీ హాజరై స్వాతి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ, స్వాతి అకాల మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అందరూ వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూక్య బాలాజీ, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ అలియా, బీఎన్ లాల్, చల్లా కోటేశ్వరరావు, భూక్య శ్రీను, భూక్య భీమ, ధరావత్ రాములు తదితరులు పాల్గొని దివంగత తుంచు స్వాతికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.